**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:98 | మంగళవారం నవంబర్ 04 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**ఆర్టీసి బస్సును ఢీకొన్న కంకర టిప్పర్**
**ప్రమాదంలో 20మంది మృతి**
**పులువురికి తీవ్ర గాయాలు**
**క్షతగ్రానలు ఆస్పత్రికి తరలింపు**
**మృతుల సంఖ్య పెరిగే అవకాశం**



రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 20 మంది మృతి చెందగా.. 20 మంది తీవ్రంగా గాయడ్డారు. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దానికింద కూరుకుపోయారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. ప్రమాద సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీసారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. 14 మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం పూర్తయినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. క్షతగాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. పేజీ 2లో ▶

## ప్రమాదంపై చంద్రబాబు, లోకేశ్ తీవ్ర సంతాపం

రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తమను కలచివేసిందన్నారు. ప్రమాదంపై స్పందిస్తూ... మృతులకు సంతాపం ప్రకటించారు. ఈ ప్రమాదం తీవ్రంగా కలిచివేసిందని.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు సామాజిక మాధ్యమం
ఎక్స్ వేదికగా సీఎం, మంత్రి తెలిపారు. 'తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పలువురు ప్రయాణికుల మృతి తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చేరిన ప్రయాణికులు త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు.





## చేవెళ్ల రోడ్డు ప్రమాదం.. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం: పొన్నం

చేవెళ్ల: రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై విచారణకు ఆదేశించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు పరిహారం ప్రకటించినట్లు వెల్లడించారు. చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు.'ఈ బస్సు ప్రమాదంలో 19 మంది చనిపోయారు. మృతదేహాలకు పోస్టుమార్టం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతోంది. మృతుల్లో పది మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. 19 మందిలో 13 మృతదేహాలను పోలీసులు గుర్తించారు. పేజీ 2లో ▶

## ప్రమాద ఘటనపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి


**తక్షణ సహాయక చర్యలకు ఆదేశం**





మిగతాది 2లో

## భారత పుత్రికలు చరిత్ర సృష్టించారు: ప్రధాని మోదీ



మిగతాది 2లో

## బస్సు ప్రమాద ఘటనపై కెసిఆర్ దిగ్భ్రాంతి



**సంతాపం ప్రకటించిన కెటిఆర్, కవిత**



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ దగ్గర ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొన్న ఘోర ప్రమాదంలో 20 మంది దుర్మరణం పాలైన ఘటనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పేజీ 2లో ▶

## ఎల్లయ్యగౌడ్ కుటుంబంలో తీవ్ర విషాదం

**ముగ్గురు అక్కాచెల్లెళ్లు ప్రమాదంలో దుర్మరణం**




రంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం ఓ కుటుంబంలో అంతులేని విషాదం నింపింది. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన ఎల్లయ్య గౌడ్ ముగ్గురు కుమార్తెలు ఈ ప్రమాదంలో మృతిచెందారు. అక్కాచెల్లెళ్లు తనూష, సాయి ప్రియ, నందిని మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. హైదరాబాద్‌లోని కోఠి మహిళా కళాశాలలో చదువుతున్న ముగ్గురూ.. పేజీ 2లో ▶





## నిధులు స్వాహా కు - రంగం సిద్ధం



అధికారిక ఫిర్యాదు పత్రం

తేదీ: 03 నవంబర్ 2025

నుండి:
ఒబులవారిపల్లి మండలంలోని 22 గ్రామ పంచాయతీల ప్రతినిధులు,
అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్.

కు:
మహానుభావులైన జిల్లా కలెక్టర్ గారికి,
అన్నమయ్య జిల్లా.

విషయం: మండల గ్రాంట్ నిధుల దుర్వినియోగం, అక్రమ విభజన మరియు రాజకీయ ప్రభావం ద్వారా జరిగిన అసమాన నిధుల పంపిణీపై ఫిర్యాదు – వెంటనే విజిలెన్స్ / లోకాయుక్త విచారణ చేయించి, అన్ని 22 గ్రామ పంచాయతీలకు సమాన నిధుల పంపిణీ చేయవలసిందిగా విజ్ఞప్తి.

గౌరవనీయులైన కలెక్టర్ గారికి,

మేము, ఒబులవారిపల్లి మండలంలోని 22 గ్రామ పంచాయతీల పౌరులు

OFFICIAL COMPLAINT LETTER

2లో

# ఏపీలో రూ.20వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్న హిందుజా గ్రూప్!



లండన్: యూకే పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు హిందుజా గ్రూప్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో రూ.20వేల కోట్ల పెట్టుబడులు పెట్టాలని ఆ సంస్థ నిర్ణయించింది. విశాఖలో హిందుజా పవర్‌ప్లాంట్ సామర్థ్యాన్ని 1,600 మెగా వాట్లు పెంచడం, రాయలసీమ విద్యుత్ ప్లాంట్లు, మల్లవల్లిలో ఎలక్ట్రిక్ బస్సులు, తేలికపాటి వాహనాల తయారీ ప్లాంట్, ఏపీ వ్యాప్తంగా విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్ల నెట్‌వర్క్, గ్రీన్ ట్రాన్స్‌పోర్ట్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి ఆ సంస్థ దశవారీగా పెట్టుబడులు పెట్టనుంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం, హిందుజా గ్రూప్ మధ్య ఒప్పందం కుదిరింది.
అంతకుముందు లండన్‌లో అతిపెద్ద విద్యుత్ సరఫరాదారు సంస్థగా గుర్తింపు పొందిన ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ సంస్థ డైరెక్టర్ క్రిస్ ఫిట్జ్‌ర్డ్‌తోనూ సీఎం భేటీ అయ్యారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆ సంస్థను ఆహ్వానించారు. అమరావతి, విశాఖలో నూతన టెక్నాలజీ ద్వారా విద్యుత్ సరఫరా నియంత్రణ రంగంలో పనిచేసేందుకు అవకాశాలు ఉన్నాయని సీఎం అన్నారు. క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్ రంగాల్లో ఏపీలో పని చేసేందుకు అవకాశాలు ఉన్నాయని ఆక్టోపస్ ఎనర్జీ ప్రతినిధులకు వివరించారు. 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ఏపీ లక్ష్యం పెట్టుకుందన్నారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వ పాలసీలను, ఈ రంగంలో ఏపీ నిర్దేశించుకున్న లక్ష్యాలను వారికి వివరించారు.

## పత్తి కొనుగోళ్లలో సీసీఐ నిబంధనలు మార్చండి.. కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ



హైదరాబాద్: పత్తి కొనుగోళ్లలో సీసీఐ విధించిన నిబంధనలు మార్చాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు. ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు చేయాలన్న సీసీఐ కొత్త నిబంధన నేపథ్యంలో కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్, సీసీఐ సీఎండీ లలిత్‌కుమార్ గుప్తాకు లేఖ రాశారు. సాధారణంగా ఇప్పటి వరకు ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేస్తుండగా.. ఎకరాకు 11.74 క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడులు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ల నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ఇచ్చిందని ఆ లేఖలో ప్రస్తావించారు.
"ఈ ఏడాది అధిక వర్షాల వల్ల పత్తి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో సీసీఐ తీసుకొచ్చిన కొత్త నిబంధన పత్తి రైతులకు నష్టం చేసేలా ఉంది. తేమ శాతం విషయంలో 20శాతం వరకు ఉన్నా సరే పత్తి పంట సీసీఐ కొనుగోలు చేయాలి. కపాస్ కిసాన్ యాప్‌పై అవగాహన లేకపోవడం వల్ల కూడా పత్తి రైతులకు ఇబ్బందులు తలెత్తాయి.

పేజి 2లో

# నిధులు స్వాహా కు - రంగం సిద్ధం

మొదటిపేజీ తరువాయి

**క్షేత్ర స్థాయిలో పనులు నిల్.. రికార్డుల్లో బిల్లులు ఫుల్లు..**

**నేతల హుకుం... అధికారులు జి హుజూర్..!!**

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ నవంబర్ 3.. జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం లో

మండల గ్రాంట్ – కోట్ల నిధుల దుర్వినియోగం రైల్వే కోడూరులో వైఎస్ఆర్సిపి భినామీ అజెండా %-% ముక్క రుపానంద్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అవినీతి పర్వం

ఓబులవారిపల్లి మండలంలోని 22 గ్రామ పంచాయతీల ప్రజా ప్రతినిధులు ఆవెదన

ప్రకారం, ముక్క రుపానంద్ రెడ్డి ( వైఎస్ఆర్సిపి భినామీ అజెండా) తన రాజకీయ ప్రభావం మరియు అవినీతి వలయంలో రైల్వే కోడూరు నియోజకవర్గంలో మొత్తం నిధుల వ్యవస్థను పూర్తిగా కట్టిపడేసినట్లు సాక్ష్యాలతో బయటపెట్టారు.

**ప్రధాన ఆరోపణలు:-**

1.రాజకీయ నియంత్రణ మరియు నిధుల దుర్వినియోగం:

రుపానంద్ రెడ్డి తన ప్రభావంతో ముక్కవారిపల్లి, బొమ్మవరం, కోర్లకుంట, వై.కోట గ్రామాలకు మాత్రమే నిధులు మళ్లించి, మిగతా 18 గ్రామాలను పూర్తిగా విస్మరించారు.

2.డమ్మీ ఎమ్మెల్యే అజెండా "జనసేన" పేరుతో వైఎస్ఆర్సిపి నియంత్రణ:

రైల్వే కోడూరు నియోజకవర్గం జనసేన ఎమ్మెల్యే శ్రీధర్ వాస్తవానికి ముక్కా రుపానంద్ రెడ్డి భినామీగా పనిచేస్తున్నారని స్థానిక ప్రజా ప్రతినిధులు ఆరోపిస్తున్నారు.

ఆయన ప్రస్తుతం రుపానంద్ రెడ్డి ఇంట్లోని పెంట్హౌస్లో నివసిస్తూ, అతని అనుమతి లేకుండా ఒక్క ఫైలు లేదా పేపర్ కూడా ఆమోదం పొందడం లేదని స్పష్టంగా చెప్పారు.

క్యూ ఏ (క్వాలిటీ కంట్రోల్) మరియు ఈ ఈ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) ఆమోదాలను తప్పించుకోవడానికి పెద్ద పనులను 2 లక్షల లోపు చిన్న పనులుగా విభజించి అక్రమంగా కాంట్రాక్టులు జారీ చేశారు.

3.ప్రాజెక్ట్ పనులు వాస్తవంగా ప్రారంభం కాలేదు:

నిధుల వినియోగం చూపించబడినప్పటికీ, వాస్తవంగా ఎక్కడా పనులు జరగలేదు. క్యు ఏ మరియు ఈ ఈ ఆమోదాలు ఇవ్వకుండా కేవలం పేపర్లపైనే పనులు "పూర్తయినట్లు" చూపించి నిధులు విడుదల చేశారు.

4.రాజకీయ అవినీతి మరియు ఆర్వోఐ అజెండా:

రుపానంద్ రెడ్డి స్థానిక అధికారుల ముందు, ప్రజా వేదికలపై "మేము ఎన్నికల్లో డబ్బు పెట్టాం, ఇప్పుడది వసూలు చేసుకుంటాంబీ ఎవరు చెబితేనూ, చంద్రబాబు నాయుడు గానీ పవన్ కళ్యాణ్ గానీ పట్టించుకోము" అని బహిరంగంగా ప్రకటిస్తున్నారని ప్రజా ప్రతినిధులు తెలిపారు.

ఆయన మాటల్లోనే " ఆర్ వో ఐ (రిటర్న్ ఆన్ ఇన్వెస్ట్మెంట్)" అజెండా కింద ప్రస్తుత అవినీతి జరుగుతోంది.

5. వైఎస్ఆర్సిపి మూలాలు – పేరుమారిన భినామీ పద్ధతి:

రుపానంద్ రెడ్డి జన్మతః వైఎస్ఆర్సిపి నేపథ్యం నుంచి వచ్చినవాడు, ఇప్పుడు కూడా అదే వ్యవస్థకు మద్దతుగా వ్యవహరిస్తున్నాడు.

ఆయన కుటుంబం మరియు వైయస్సార్సీపి అనుచరులు కలిసి మొత్తం మండల గ్రాంట్లు, సాండ్ మాఫియా, భూసమస్యలు, రిజిస్ట్రేషన్ అనుమతులు, "కూడా" చైర్మన్ నిర్ణయాలు, కార్పొరేషన్ నియామకాలు వంటి ప్రతి వ్యవహారంలో ఆధిపత్యం కొనసాగిస్తున్నారు.

6.కుటుంబ నియంత్రణ మరియు రాజకీయ వారసత్వం

ప్రస్తుతం ముక్కా రుపానంద్ రెడ్డి తన కుమారుడు ముక్కా సాయి వికాస్ రెడ్డిని ఎంపీపీ గా నియమించడానికి ప్రయత్నిస్తున్నాడు,

ఇది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా, రైల్వే కోడూరులో రాజకీయ రాజ్యంగా మారుతున్న ఉదాహరణ అని ప్రజా ప్రతినిధులు వ్యాఖ్యానించారు.

**ప్రజా విజ్ఞప్తి:-**

ఓబులవారిపల్లి మండలంలోని ప్రజా ప్రతినిధులు మీడియాను కోరుతున్నారు...

ఈ అవినీతి వ్యవహారాన్ని బహిర్గతం చేయాలని,

జిల్లా కలెక్టర్ మరియు పంచాయతీ రాజ్ శాఖలు తక్షణ విచారణ జరపాలని,

విచారణ పూర్తయ్యే వరకు మండల గ్రాంట్ నిధుల విడుదల నిలిపివేయాలని,

మరియు భవిష్యత్తులో సమాన అభివృద్ధి కోసం నిజమైన ప్రజా ప్రతినిధుల ఆమోదం తప్ప మరెవరికీ అధికారం ఇవ్వవద్దని విజ్ఞప్తి చేస్తున్నారు.

**ప్రజా ప్రతినిధుల వాక్యాలు:**

"రైల్వే కోడూరులో రాజకీయాలు కాదు, కుటుంబ పాలన నడుస్తోంది. రుపానంద్ రెడ్డి భినామీ అజెండా కింద జనసేన పేరుతో వైఎస్ఆర్సిపి కొనసాగుతోంది."

గ్రామ సర్పంచ్ ప్రతినిధి

ఈ ఈ/ క్యూ ఏ తప్పించుకొని పనులను పేపర్లపైనే చూపించారు. ఈ అవినీతి పర్వం ఆగకపోతే ప్రజా నిధులు పూర్తిగా దోచుకుపోతారు."

మండల ఎంపీటీసీ ఫోరమ్ ప్రతినిధి..

**సంప్రదించవలసిన వారు:-**

ఓబులవారిపల్లి మండలంలోని 22 గ్రామ పంచాయతీల ప్రతినిధులు తెలియజేస్తూ చెప్పుకొచ్చారు..

రైల్వే కోడూరు నియోజకవర్గంలోని మిగిలిన నాలుగు మండలాలు లో కోడూరు మండలం... చిట్వేల్ మండలం... పుల్లంపేట మండలం.. పెనగలూరు మండలం... లో జరిగిన అవినీతి వరుస కథనాలతో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్న న్యూస్ పేపర్ జనసముద్రం న్యూస్..!!

## చేవెళ్ల దుర్ఘటన.. బస్సు డ్రైవర్ తప్పేం లేదు: ఆర్టీసీ ప్రకటన



హైదరాబాద్: చేవెళ్ల బస్సు దుర్ఘటనపై తెలంగాణ ఆర్టీసీ అధికారులు వివరణ ఇచ్చారు. ఈ ప్రమాదంలో 19మంది దుర్మరణం చెందడంపట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆర్టీసీ ప్రకటన విడుదల చేసింది. టిప్పర్ అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పేర్కొంది. రోడ్డు మలుపులో అతివేగం వల్ల టిప్పర్ డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడని, ఈ ప్రమాదానికి ఆర్టీసీ బస్సు గానీ, బస్సు డ్రైవర్ గానీ కారణం కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఆర్టీసీ ఓ ప్రకటన విడుదల చేసింది.

"బస్సు పూర్తి ఫిట్నెస్తో ఉంది. డ్రైవర్ సర్వీసు రికార్డులోనూ గతంలో యాక్సిడెంట్లు లేనట్టు తేలింది. రోడ్డు మలుపు వద్ద అతి వేగంతో ఉన్న టిప్పర్ డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. తెల్లవారు జామున 4.40 గంటలకు తాండూరు నుంచి బయలుదేరిన ప్రైవేట్ హైర్ (పి.హెచ్.బి) ఎక్స్ప్రెస్ బస్సును కంకర లోడుతో ఎదురుగా వచ్చిన టిప్పర్ బలంగా ఢీకొట్టింది. దీంతో బస్సు ముందు భాగంతో పాటు ఎడమవైపు భాగం పూర్తిగా ధ్వంసమైంది. ఢీ కొట్టిన టిప్పర్, బస్సు వైపు ఒరిగిపోయి అందులోని కంకర ప్రయాణికులపై పడటంతో ఊపిరాడక ఎక్కువ మంది ప్రయాణికులతో పాటు బస్సు డ్రైవర్ దస్తగిరి మృతిచెందారు. ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి, హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుస్రో షా ఖాన్, ఇంఛార్జి (ఆపరేషన్స్) ఈడీ శ్రీధర్, రంగారెడ్డి రీజినల్ మేనేజర్ శ్రీలత తదితరులు ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను ముమ్మరం చేశారు" అని పేర్కొంది.

## ఆదిలాబాద్లో ఎయిర్పోర్టు.. భూసేకరణకు ప్రభుత్వం అనుమతి

హైదరాబాద్: ఆదిలాబాద్లో విమానాశ్రయం కోసం భూసేకరణకు ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది. ఎయిర్ పోర్టు కోసం భూసేకరణ చేయాలని ఆదేశించింది. ఆదిలాబాద్లో 700 ఎకరాలు సేకరించాలని కలెక్టర్ను ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్రంలోని వరంగల్, ఆదిలాబాద్లలో బ్రౌన్ఫీల్డ్ విమానాశ్రయాలను రానున్న రెండేళ్లలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. భూసేకరణకు సంబంధించిన అన్ని ప్రక్రియలు పూర్తి కాగానే పనులు ప్రారంభించడానికి ఏఏఐ సిద్ధమవుతోంది. ఇప్పటికే వరంగల్లోని మామునూరు విమానాశ్రయ అభివృద్ధికి కావాల్సిన భూసేకరణ పూర్తి కావొచ్చింది. ఇక్కడ అవసరమైన 253 ఎకరాల భూసేకరణకు రూ.205 కోట్లను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఆదిలాబాద్లోనూ బ్రౌన్ఫీల్డ్ విమానాశ్రయానికి భారత వాయుసేన అంగీకారం తెలుపడంతో ఏఏఐ రాబోయే రెండేళ్లలో ఎయిర్పోర్ట్ను అభివృద్ధి చేయడానికి సిద్ధమవుతోంది. ఈ రెండు విమానాశ్రయాలను 2027 జూన్ నాటికి అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. కాగా, స్థానిక పరిస్థితులను బట్టి 2027 డిసెంబరులోగా అందుబాటులోకి తెస్తామని కేంద్రం గతంలో తెలిపినట్లు సమాచారం.

## భారత పుత్రికలు చరిత్ర సృష్టించారు: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

ఇంటర్నెట్డెస్క్: క్రికెట్లో భారత పుత్రికలు చరిత్ర సృష్టించారని ప్రధాని నరేంద్రమోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ విజయం దేశ మహిళల్లో ఆత్మవిశ్వాసానికి చిహ్నమని అభివర్ణించారు. భారత మహిళా జట్టు తొలిసారి వన్డే ప్రపంచకప్ విజేతగా నిలవడంపై ఈ విధంగా స్పందించారు. బిహార్ (%దీఅష్ఘుతీ%)లోని సహర్సాలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ.. ఎన్డీయే అంటే వికాసమని, మహాగత్ బంధన్ అంటే వినాశనమని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో మరోసారి ఏన్డీయే ప్రభుత్వం ఏర్పడేలా తొలిసారి ఓటువేసే వారు తమ హక్కును వినియోగించుకోవాలని కోరారు.

"నేను విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు అక్కడి నేతలకు మఖానా బాక్స్లను కానుకగా అందజేశాను. ఇది బిహార్ కార్మికుల శ్రమకు నిదర్శనమని చెప్పాను. అలాగే కోసి నది వరదల ప్రభావాన్ని తగ్గించేలా శాశ్వత పరిష్కారం కోసం మేం కృషి చేస్తున్నాం" అని మోదీ అన్నారు. ఆర్జేడీ 'జంగల్ రాజ్'లో పోలీసులు కూడా సురక్షితంగా లేరని, చట్టాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకున్న డీఎస్పీ సత్యపాల్సింగ్ను హత్య చేశారని విమర్శించారు.

## పంటలకు బీమా అమలు చేయాలి

**రైతులకు ప్రభుత్వం ఇచ్చేది బిక్ష కాదు**

**ఎకరాకు రూ. 50 వేల పరిహారం ఇవ్వాలి**

**టిఆర్ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ డిమాండ్**



**జనసముద్రం న్యూస్ 03 నవంబర్ ఎల్కతుర్తి మండలం**

తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది భిక్ష కాదని, అన్నదాతలను ఆదుకోవాల్సిన బాధ్యత సర్కార్ పై ఉందని తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగే భాస్కర్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన వర్షం నష్టపై ఎల్కతుర్తి మండలంలోని రైతు రక్షణ సమితి బృందం ఆధ్వర్యంలో మండలంలో పలు గ్రామాల పంట క్షేత్రాలను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పొలాటి సంపత్ రావు అనే రైతుకు 10 ఎకరాల పంట పొలం నష్టం రాజేశ్వరరావు 5 ఎకరాల ధాన్యం వాగులో కొట్టుకుపోవడం నష్టం వాటిలిందని వారిని పరామర్శించారు వారికి ధైర్యం చెప్పి ఓదారి చారు సర్కార్ ప్రకటించిన ఎకరాకు రూ. 10 వేలు ఎటు సరిపోవని చెప్పారు తుఫాను వల్ల పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతుకు ఎకరానికి 50వేల పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పంట బీమా అమలు చేసి రైతుకు అండగా నిలవాలని అన్నారు. తడిసిన మొలకెళ్లిన వడ్లను మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తమది రైతు ప్రభుత్వం అని పేర్కొనే కాంగ్రెస్ సర్కార్ ఆచరణలో రైతులకు న్యాయం చేయడం లేదని అభిప్రాయపడ్డారు. రైతు పక్షాన చిత్తశుద్ధితో నిలిస్తేనే ప్రజా ప్రభుత్వానికి పేరు ఉంటుందని సూచించారు. రైతుల పక్షాన వారికి న్యాయం చేయాలని కోరుతూ తెలంగాణ రైతు రక్షణ సమితి నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ఇరువాల సాంబయ్య, బుగ్గ బాబు, చల్లూరి వేణు, సారయ్య, మొండయ్య, తదితరులు పాల్గొన్నారు

# చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

టీఎస్ 34 టీఏ 6354 నంబరు గల ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తాండూరులో ఉదయం 4.40 గంటలకు బస్సు బయల్దేరింది. అక్కడ 30 మందికి పైగా ఉద్యోగులు, కళాశాలలకు వెళ్లే ఉద్యోగులు ఎక్కారు. మొత్తంపై బస్సులో సుమారు 72 మంది ప్రయాణికులు ఉన్నారు. విద్యార్థులు హైదరాబాద్లోని పలు కళాశాలల్లో చదువుతున్నట్లు సమాచారం. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి.. తిరిగి నగరానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్–బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్జామ్ అయింది. ఈ ఘటనతో చేవెళ్ల–వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను పోలీసులు రక్షించారు. కండక్టర్కు గాయాలు కావడంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. సహాయక చర్యలు జరుగుతున్న సమయంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్పైకి జేసీబీ ఎక్కడంతో ఆయన ఎడమ కాలికి గాయమైంది. సీఐను చేవెళ్ల ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ కొనడంతో బస్సులోకి టిప్పర్ దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంజరిగినప్పుడు బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగటంతో సీట్లలోనే వీరు ఇరుక్కుపోయారు. టిప్పర్ లోని కంకర బస్సులో పడడంతో ముందు వరుసలో ఉన్న 5 సీట్లు డ్యామేజ్ అయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదంలో బస్సులో ఇరుక్కుపోయి.. గాయపడిన 15 మందిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గురైన బస్సు తాండూరు నుండి హైదరాబాద్ వెళ్తుండగా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో చేవెళ్ల–వికారాబాద్ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇటీవల జరిగిన కర్నూల్ బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనం అయిన ఘటన మరువకముందే.. ఈ ఘటన జరగడం రాష్ట్రంలో విషాదాన్ని నింపింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద దృశ్యాలు పలు హృదయాలను కలిచివేస్తున్నాయి. వాహనాలు వేగంగా ఒకదానికొకటి ఢీ కొనడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లు సహా 10 మంది పురుషులు, 9 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఘటన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలు చేయడం గుండెను పిండేసేవిగా ఉన్నాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు.

## ప్రమాద ఘటనపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి

మొదటి పేజీ తరువాయి

చేవెళ్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఘటనపై దిగ్భ్రాంతి చెందారు. అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని రేవంత్ రెడ్డి తెలిపారు. బస్సు ప్రమాదంలో గాయపడిన వారందరినీ వెంటనే హైదరాబాద్కు తరలించి మెరుగైన వైద్య చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలని డీజీపీలను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందుబాటులో ఉన్న మంత్రులు వెంటనే ప్రమాద సంఘటనకు చేరుకోవాలని పేర్కొన్నారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు సీఎం సూచించారు. ప్రమాదంపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చేవెళ్ళలో జరిగిన రోడ్డు ప్రమాదంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డవారికి తగిన వైద్య చికిత్సలు చేయాలని సూచించారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మృతులకు మహేష్ కుమార్ గౌడ్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## బస్సు ప్రమాద ఘటనపై కెసిఆర్ దిగ్భ్రాంతి

మొదటి పేజీ తరువాయి

వారి కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు గాయపడిన ప్రయాణికులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీకొన్న ఈ దుర్ఘటనలో 20 మంది ప్రయాణికులు మృతి చెందడం, పలువురు తీవ్రంగా గాయపడటం పట్ల ఆయన సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సాయం అందించాలని, మృతుల కుటుంబాలను, గాయపడిన వారిని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. చేవెళ్ల ఘోర రోడ్డు ప్రమాదంలో 20 మందికి పైగా మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురి చేసిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులకు ప్రభుత్వం వెంటనే మెరుగైన వైద్యం అందించాలని.. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

## ఎల్లయ్యగౌడ్ కుటుంబంలో తీవ్ర విషాదం

మొదటి పేజీ తరువాయి

గత నెల 15న జరిగిన ఓ పెళ్లివేడుకలో సందడిగా గడిపారు. తల్లిదండ్రులతో పాటు బంధువులు ఘటనాస్థలికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. ఎల్లయ్యగౌడ్ డ్రైవర్గా పనిచేస్తూ పిల్లల్ని చదివించారు. ఆయనకు నలుగురు కుమార్తెలు. ఒక కుమార్తెకు వివాహం కాగా.. మిగిలిన ముగ్గురు కుమార్తెలు సోమరవాం జరిగిన రోడ్డు ప్రమాదంలో విగత జీవులుగా మారడంతో ఆ కుటుంబం, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. మరోవైపు యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్కు చెందిన అఖిలరెడ్డి అనే యువతి కూడా ఇదే ప్రమాదంలో చనిపోయారు. ఎంబీఏ చదువుతున్న కుమార్తె మృతితో అఖిల తల్లి, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఘటనాస్థలానికి వచ్చి బోరున విలపించారు.

## చేవెళ్ల రోడ్డు ప్రమాదం.. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం: పొన్నం

మొదటి పేజీ తరువాయి

వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ. 2 లక్షల పరిహారం ప్రకటించాం. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నాం" అని మంత్రి తెలిపారు. మృతుల కుటుంబాలకు ఆర్టీసీ తరఫున రూ.2 లక్షలు ఇస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.

## పత్తి కొనుగోళ్లలో సీసీఐ నిబంధనలు మార్చండి.. కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని 7 క్వింటాళ్ల నిబంధన ఎత్తి వేసి పాత పద్ధతిలో పత్తి కొనుగోళ్లు చేయాలి. జిన్నింగ్ మిల్లర్ల సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలి"అని మంత్రి తుమ్మల కేంద్రానికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహప్రవేశం

**ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొన్నం అనూప్ గౌడ్**

**జనసముద్రం న్యూస్ 03 నవంబర్ ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన ఇళ్లలో గృహప్రవేశం జరిగింది.

గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొన్నం అనూప్ గౌడ్, రావడం జరిగింది. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు సింగవేన మానస మాట్లాడుతూ, తనకు ఇందిరమ్మ ఇల్లు రావడం సంతోషంగా ఉందని తన సొంత ఇంటి కళ నెరవేరినందుకు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు, పొన్నం ప్రభాకర్ గౌడ్,



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,కాంగ్రెస్ మండల పార్టీ నాయకులకు గ్రామ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజీ, సూరారం గ్రామ శాఖ అధ్యక్షుడు బచ్చు శ్రీధర్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట

జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ,మండ.సుమన్ గౌడ్,మార్కెట్ డైరెక్టర్ బచ్చు,బాపురావు,దాట్ల,



ప్రవీణ్, మొలుగురి భాస్కర్,కుర్ర చంద్ర ప్రకాష్, పోలాటి తిరుమల్ రావు,భాష బోయిన సంతోష్, ఉట్కూరి ప్రణీత్ గౌడ్, పెంకచికల్ పేట్,గ్రామ శాఖ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్, జగన్నాధపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు,ముప్కే,శ్రీనివాస్,శేఖర్ గౌడ్, రఘురాం గౌడ్, రాంభూపాల్ రెడ్డి, చల్లూరి వేణు, ఇరువాల సాంబయ్య,పుల్లింటి, సంపత్,గడలా,అజయ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రతి విద్యా సంస్థకు గ్యాస్ కనెక్షన్ అందించాలి..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం పై సంబంధిత అధికారులతో సమీక్ష**

**జన సముద్రం న్యూస్ : నవంబర్ 3 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**

జిల్లాలోని ప్రతి ప్రభుత్వ విద్యా సంస్థకు అవసరం మేరకు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం క్రింద నూతన గ్యాస్ కనెక్షన్ లు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ పేదలందరికీ గ్యాస్ కనెక్షన్ వచ్చేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం క్రింద గ్యాస్ కనెక్షన్ ఉన్న వినియోగదారులకు 300



రూపాయల సబ్సిడీ బ్యాంకు ఖాతాలలో ప్రతి సిలిండర్ కొనుగోలు పై జమ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో నూతనంగా 23 వేల రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని, వాటిలో ఎవరికైనా గ్యాస్ కనెక్షన్ లేని పక్షంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ వారీగా ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా నూతన గ్యాస్ కనెక్షన్ కోసం వచ్చిన దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని ప్రతి మండలం, మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, విద్యా సంస్థలలో గ్యాస్ కనెక్షన్ లేని వాటిని గుర్తించి, అక్కడ ఉన్న గ్యాస్ ఏజెన్సీల ద్వారా నూతన గ్యాస్ కనెక్షన్ అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, విద్యా సంస్థలకు ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా నూతన గ్యాస్ కనెక్షన్ల సరఫరాకు అవసరమైన నిధులను పూర్తి స్థాయిలో కలెక్టరేట్ నుంచి చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం క్రింద స్కూల్ పేరు మీద అవసరమైన మేరకు గ్యాస్ కనెక్షన్ లను మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. నవంబర్ 25 నాటికి జిల్లాలో ఏ విద్యా సంస్థలో కూడా కట్టెల పొయ్యి పైనా వంట చేయడానికి ఆస్కారం ఉండకుండా గ్యాస్ కనెక్షన్, అవసరమైన మేరకు పెద్ద గ్యాస్ స్టవ్ పంపిణీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, సి సెక్షన్ సూపరింటెండెంట్ ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# ఎల్కతుర్తి తాసిల్దార్ ప్రసాద్ రావుకు వినతి పత్రం అందజేత

**42 శాతం బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి నాయకులు**

**బొంకూరి రాజు**

**జనసముద్రం న్యూస్ 03 నవంబర్ ఎల్కతుర్తి మండలం**

బీసీలకు విద్య ఉద్యోగ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ పెంచుతూ పార్లమెంట్లో చట్టం చేయాలని చేసిన చట్టానికి రాజ్యాంగ రక్షణ కొరకై తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను సంయుక్తంగా డిమాండ్ చేస్తూ ఎల్కతుర్తి మండల తాసిల్దార్ ప్రసాద్ రావు కు సాధన సమితి నాయకులు వినతి పత్రం అందజేశారు.అనంతరం నాయకులుమాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచి రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచుతూ తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి అమలు చేయించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తనపై వేసుకుని ఆ దిశగా కార్యాచరణ తీసుకోవాలన్నారు బీసీలలో అత్యంత


42% బీసి రిజర్వేషన్స్ సాధన సమితి
Justice V.Eshwariah | T.Chiranjeevulu | Dr.Visharadan Maharaj | B.Balraj goud
President
3. 42% రిజర్వేషన్స్ లో ఉప వర్గీకరణ (Sub Categorisation)

వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా ఉప వర్గీకరణ చేయాలి రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ప్రతి సంవత్సరం 20,000 కోట్లు ఖర్చు చేస్తానని ప్రకటించినప్పటికీ మొదటి




సంవత్సరంలో కేవలం 9,200 కోట్లు మాత్రమే కేటాయించి 2068 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు ఈ సంవత్సరం కూడా ఖర్చులు ఇదే విధంగా ఉన్నాయి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం బీసీల విద్యా ఉపాధి హార్దిక అభివృద్ధి కోసం మొత్తం రెండు సంవత్సరాల గాను 40 వేలకోట్లు తక్షణమే కేటాయించి ఖర్చు చేయాలని కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో చేసిన అన్ని హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని బీసీలకు జనాభా దామాషా ప్రకారం నామినేటెడ్ పోస్టులు బోర్డు చైర్మన్ పదవులు సలహా మండల్లలో ప్రాతినిధ్యం ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన కుల గణన ప్రకారం చిత్తశుద్ధితో సామాజిక న్యాయం సమాన అవకాశాలు అందేలా చూడాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు.

# సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించండి- ప్రభుత్వ హాస్పిటల్ కాన్పులు పెంచండి .

**డిప్యూటీ డీ యమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు నాయక్**

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...**

మధిర టౌన్.. సోమవారం సాయంత్రం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున తెలంగాణ స్టేట్ వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి ఆదేశాలు మేరకు మధిర నియెజకవర్గ పరిధిలో ఉన్న మండల పీహెచ్ సీ లు బనిగండ్లపాడు, దెందుకూరు, మధిర పీపీ యూనిట్, మాటూరు పేట, బోనకల్, చింతకాని, ముదిగొండ వల్లభి తదితర పీహెచ్సి వైద్య అధికారులు, మొత్తం సూపర్ వైజర్ క్యాడర్, పల్లె దవఖానా సిబ్బంది ఎఎన్ఎమ్ లు హెల్త్ అసిస్టెంట్ లు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు కలిపి స్థానిక మార్కెట్ యార్డ్ లో వున్న రైతు వేదిక నందు సమావేశపరచి అన్ని ఆరోగ్య కార్యక్రమంలు డాక్టర్ చంద్




నాయక్ వైద్య అధికారులు సమక్షంలో సంపూర్ణముగా వర్క్ రివ్యూ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా డాక్టర్ చందు నాయక్ మాట్లాడుతూ ప్రధానముగా మాతా శిశు ఆరోగ్య సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ కాన్పులు పెంచాలి అని ప్రతి అర్హత కల్గిన బిడ్డకు సంపూర్ణ సార్వత్రిక వ్యాది నిరోధక టీకాలు డోసులు వారిగా షెడ్యూల్ ప్రకారం టార్గెట్ లు పూర్తి చెయ్యాలని అదే విధంగా అసంక్రమిక వ్యాదులు క్యాంపులు ఆన్ లైన్ 100% పూర్తి చేయాలని, పల్లె దవఖాన బస్తీ దవఖానా వైద్య సిబ్బంది గ్రామీణ ప్రాంత పట్టణ ప్రాంత ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించాలని ఆయన వ్యక్తి గతంగా ప్రతి సబ్ సెంటర్, పల్లె దవఖాన సిబ్బందిని రివ్యూ చేసి వర్క్ ప్రోగ్రాస్ గురించి తెలుసుకొని 100%టార్గెట్ లు పూర్తి చెయ్యాలని డాక్టర్ చందు నాయక్ వివరించినారు.

ఈ కార్యక్రమంలో పైన వివరించబడిన సిబ్బందితో పాటు మధిర టీబీ యూనిట్ సిబ్బంది కూడ పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత..... జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.స్వప్న రాణి

**జన సముద్రం న్యూస్ : నవంబర్ 3 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**

బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత తీసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్న రాణి తెలిపారు.జిల్లా కేంద్రంలో మహిళా సాధికారత కేంద్రం అద్వర్యంలో సోమవారం అయ్యప్పగుడి చౌరస్తాలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్న రాణి విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్న రాణి మాట్లాడుతూ, బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్య నేరమని ,బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి వివరిస్తూ ఆడపిల్ల వయస్సు 18 సంవత్సరాలు నిండక ముందే పెళ్ళి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక శారీరక ఆర్థిక అనర్థాలు వివరించారు.ఒక ఆడపిల్ల పుట్టడం బ్రతకడం ఎదగడం చదవడం దాని యొక్క నినాదాన్ని పిల్ల ల ఛేత ప్రతిజ్ఞ చేయించారు . హెల్ప్ లైన్ నంబర్స్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత, అకౌంటెంట్ సమత, సఖి సిఏ స్వప్న, ఐసిపిఎస్ (పివోఎన్ఐ) కనకరాజు సిబ్బంది,నశా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల,పోలీస్ సిబ్బంది మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వేములవాడ టీం ఆధ్వర్యంలో జోరుగా ఇంటింటి ప్రచారం

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ నవంబర్ 3**

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని న్యాత నవీన్ ప్రచారంజూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వం వహిస్తున్న బృందం ఎర్రగడ్డ ప్రాంతంలో డోర్ టు డోర్ ప్రచారాన్ని ఉధృతం చేసింది ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ ఆధ్వర్యంలో ఈ ప్రచారం జోరుగా సాగింది ఆదర్శనగర్ టీమ్ సమన్వయంతో ఎర్రగడ్డలోని 74 మరియు 75 బూత్‌లలో కార్యకర్తలు ఇంటింటికీ తిరిగారు ?ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు న్యాత నవీన్ మాట్లాడుతూ మేము ప్రతి ఇంటినీ సందర్శించి ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం మద్దతు కోరాము ప్రజల నుంచి మాకు అద్భుతమైన స్పందన లభించింది అని తెలిపారు ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థి ఘనవిజయం సాధించేలా ప్రతి కార్యకర్త పూర్తిస్థాయిలో కృషి చేస్తూ గొప్ప బృందస్ఫూర్తితో పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.



# కోతులనడుమ గ్రామంలో అక్రమ ఇసుక-మట్టి రవాణా దందాలు


**వ్యవసాయ ట్రాక్టర్లతో అక్రమ రవాణా**

**తహశీల్దారు అనుమతులపై ఆరోపణలు**

**ఆర్టిఐ మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల సతీష్ కుమార్**

**జనసముద్రం న్యూస్ 03 నవంబర్ ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తి మండలం పరిధిలోని కోతులనడుమ గ్రామంలో వ్యవసాయ ట్రాక్టర్లను ఉపయోగించి అక్రమ ఇసుక, మట్టి రవాణా జరుగుతుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.గ్రామస్థుల వివరాల ప్రకారం, తహశీల్దారు మరియు గ్రామ కార్యదర్శి అనుమతులతోనే కొంతమంది వ్యక్తులు వ్యవసాయ ట్రాక్టర్లను ఉపయోగించి ఇసుక%-%మట్టి దందాలకు పాల్పడుతున్నట్లు సమాచారం.సాధారణంగా వ్యవసాయ ట్రాక్టర్లు దున్నడం, డిస్కింగ్, నాటడం వంటి వ్యవసాయ పనులకే పరిమితం చేయాలి. ఇటుకలు, ఇసుక, మట్టి రవాణా వంటి వ్యవసాయేతర ప్రయోజనాల కోసం ట్రాక్టర్ల వినియోగం చట్టవిరుద్ధం.అయితే, కోతులనడుమ గ్రామంలో రాత్రి వేళల్లో జెసిబీలు, ట్రాక్టర్లతో వాగు నుండి మట్టి తరలింపు జరుగుతోందని స్థానికులు వెల్లడించారు. ఈ ఘటనను గుర్తించిన కొందరు గ్రామస్తులు 100 నంబరుకు ఫిర్యాదు చేసినా పోలీస్ సిబ్బంది స్పందించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



# చర్లపల్లి డి.సీ. కాలనీలో మురుగు పైప్‌లైన్ పనులకు ప్రారంభం

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.03)**

జనసముద్రం న్యూస్ చర్లపల్లి డివిజన్‌లోని డి.సీ. కాలనీలో 420 మీటర్ల భూగర్భ మురుగు పైప్‌లైన్ పనులను జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు,కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ప్రారంభించారు.కాలనీలో మురుగు నీటి సమస్యల పరిష్కారానికి నాణ్యతతో పనులు చేపట్టినట్లు ఆమె తెలిపారు.భవిష్యత్‌లో కాలనీలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు.



# హక్కుల పోరాటయోధుడు కామ్రేడ్ వల్లపు యాదగిరి

**తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్**
**పేద ప్రజల ప్రజాస్వామిక హక్కుల కోసం నిరంతరం పోరాడిన హక్కుల పోరాట యోధుడు కామ్రేడ్ వల్లపు యాదగిరి అని తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ అన్నారు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 3

సోమవారం మహబూబాబాద్ లోని ఎన్జీవో కాలనీలో ప్రజా సంఘాలు బంధుమిత్రుల ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనుముల ప్రేమ్ చంద్ అధ్యక్షతన ప్రముఖ న్యాయవాది హక్కులనేత కామ్రేడ్ వల్లపు యాదగిరి సంస్మరణ సభ జరిగింది.
ఈ సభలో ప్రొఫెసర్ లక్ష్మణ్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. ప్రజల కోసమే జీవించి ప్రజల కోసమే తన జీవితమంటూ తన మరణం వరకు పోరాడిన మట్టి మనిషి, అనేక ప్రజా పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొని ప్రజా



చైతన్యాన్నికలిగించిన పౌర హక్కుల నేత, ప్రముఖ న్యాయవాది వల్లపు యాదగిరి జీవితం నేటి తరానికి ఆదర్శం అని ఆయన అన్నారు. వల్లపు యాదగిరి తను నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం నిలబడి కొట్లాడిన మానుకోట మట్టి బిడ్డని ఆయన కీర్తించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ వ్యక్తులకు సహజ సంపదలను దోచి పెట్టేందుకే ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజలపై అణిచివేతకు పాల్పడుతుందని ఆయన అన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదను సహజ వనరులను కార్పొరేట్ వ్యక్తులకు దోచిపెట్టెందుకే ఆదివాసులపై, ఆదివాసులకు అండగా నిలిచిన మావోయిస్టులపై హత్యాకాండను కొనసాగిస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధ పాలనను కొనసాగించకుండా హింసను ప్రేరేపిస్తుందని అన్నారు.
ప్రజా ఉద్యమకారుడుగా , విప్లవ విద్యార్థి ఉద్యమ నేతగా, న్యాయవాదిగా, అనేక పోరాటాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరిచిన వల్లపు యాదగిరి జీవితం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని, వల్లపు యాదగిరి ఆశయాలను, ఆలోచన విధానాన్ని మనం కొనసాగించడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళులు గడ్డం లక్ష్మణ్ అన్నారు
ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు విశ్వ జంపాల, చిత్తారి సోమన్న, పౌర హక్కుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణరావు, కొంపెల్లి వెంకటయ్య, మామిడాల సత్యనారాయణ, బిక్కి వెంకటేశ్వర్లు, చిర్రా రవి, బాజె సైదులు, దేవిరెడ్డి విజయ్, చక్రధర్ జంపాల, హెచ్ లింగన్న, కొత్తపల్లి రవి, మైస శ్రీనివాస్, గిన్నారపు మురళి తారక రామారావు, అయోధ్య రామయ్య, మార్నేని రఘు, డేగల సత్యనారాయణ, తుంపెల్లి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, సందకృష్ణ, ఆరెల్లి శ్రీనివాస్, దర్శనం రామకృష్ణ, దర్గయ్య మొలకల నరేష్, ఆంగోత్ చందూలాల్, మంద శశి కుమార్, పాణి, మల్లయ్య, మున్నా, వల్లపు యాదగిరి కుటుంబ సభ్యులు అరుణ, ఐలోని, అరుణ్, శ్వేత, లక్ష్మి భార్య సాగరిక, అనిల్, వెంకటలక్ష్మి, భారతమ్మ తదితరులు పాల్గొని వల్లపు యాదగిరికి ఘనంగా నివాళులు అర్పించారు.

# సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించండి ప్రభుత్వ హాస్పిటల్ కాన్పులు పెంచండి

**డిప్యూటీ డీ యమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు నాయక్..**

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర నవంబర్ 03,

ఖమ్మం జిల్లా,మధిర
మధిర పట్టణం పరిధిలో సోమవారం సాయంత్రం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున తెలంగాణ స్టేట్ వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్,జిల్లా కలెక్టర్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి ఆదేశాలు మేరకు మధిర నియోజకవర్గ పరిధిలో ఉన్న మండల పీహెచ్ సీ లు బనిగండ్లపాడు,దెందుకూరు,మధిర పీపీ యూనిట్,మాటూరు పేట,బోనకల్, చింతకాని,ముదిగొండ వల్లభి తదితర పీహెచ్సి వైద్య అధికారులు,మొత్తం సూపర్ వైజర్ క్యాడర్,పల్లె దవఖానా సిబ్బంది ఎఎన్ఎమ్ లు హెల్త్ అసిస్టెంట్ లు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్



లు కలిపి స్థానిక మార్కెట్ యార్డ్ లో వున్న రైతు వేదిక నందు సమావేశపరచి అన్ని ఆరోగ్య కార్యక్రమంలు డాక్టర్ చంద్ నాయక్ వైద్య అధికారులు సమక్షంలో సంపూర్ణముగా వర్క్ రివ్యూ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చందు నాయక్ మాట్లాడుతూ ప్రధానముగా మాతా శిశు ఆరోగ్య సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ కాన్పులు పెంచాలి అని ప్రతి అర్హత కల్గిన బిడ్డకు సంపూర్ణ సార్వత్రిక వ్యాది నిరోధక టీకాలు డోసులు వారిగా షెడ్యూల్ ప్రకారం టార్గెట్ లు పూర్తి చెయ్యాలని అదే విధంగా అసంక్రమిక వ్యాదులు క్యాంపులు ఆన్ లైన్ 100% పూర్తి చేయాలని,పల్లె దవఖాన బస్తీ దవఖానా వైద్య సిబ్బంది గ్రామీణ ప్రాంత పట్టణ ప్రాంత ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించాలని ఆయన వ్యక్తి గతంగా ప్రతి సబ్ సెంటర్,పల్లె దవఖాన సిబ్బందిని రివ్యూ చేసి వర్క్ ప్రోగ్రాస్ గురించి తెలుసుకొని 100%టార్గెట్ లు పూర్తి చెయ్యాలని డాక్టర్ చందు నాయక్ వివరించినారు. ఈ కార్యక్రమంలో పైన వివరించబడిన సిబ్బందితో పాటు మధిర టీబీ యూనిట్ సిబ్బంది కూడ పాల్గొన్నారు...

# బీబీనగర్ ఎయిమ్స్ సందర్శించిన ఎంపీ చామల

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.03)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ లోని ఆలిండియా ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ మెడికల్ సైన్స్ (ఎయిమ్స్) పాలక మండలి సభ్యుడు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సోమవారం రోజున సందర్శించి ఎన్ సి సి కీ సంబందిచినటువంటి కాంట్రాక్టర్ అలాగే బిల్డింగ్లను పర్యవేక్షిస్తున్నటువంటి హైట్స్ అనే సంస్థ ప్రతినిధులతో సమీక్షా నిర్వహించి,ఇట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డెడ్ లైన్ విధించడం జరిగింది. అలాగే నియామకాలకు సంబంధించి పారదర్శకంగా జరగాలని అట్టి జాబ్స్ లలో లోకల్ వాళ్లకి కచ్చితంగా ఎక్కువగా ప్రిఫరెన్స్ ఇవ్వాలని వారికి సూచించడం జరిగినది. అంతకు ముందు నూతనంగా



ఎయిమ్స్ డైరెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అమితా అగర్వాల్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఎయిమ్స్ డైరెక్టర్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి కొన్ని సమస్యలు తెలియజేయడం జరిగింది. 1. అగ్నిమాపక కేంద్రం, 2. ఎయిమ్స్



బీబీనగర్ వద్ద అన్ని బస్సులను ఆపడానికి, 3. ఉప్పల్ నుండి ఎయిమ్స్ బీబీనగర్ కు ప్రత్యేక బస్సు కొసం విన్నవించారు. దినికి ఎంపీ చామల సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడారు.

# డిసెంబర్ 9లోపు సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమమే

**పిఆర్టీయు టిఎస్ జిల్లా అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు**

జగిత్యాల నవంబర్ 03 జన సముద్రం జిల్లా ప్రతినిధి

డిసెంబర్ 9లోపు డి.ఎ.బకాయిలు, పెండింగ్ బిల్లులు చెల్లించనట్లయితే పిఆర్టియుటిఎస్ ఉద్యమకార్యాచరణ చేపడుతుందని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు అన్నారు.
బుగ్గారం మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మద్దునూర్ లో ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ గా పని చేసి గత మాసంలో పదవి విరమణ పొందిన నుజెట్టి రవీంద్రనాథ్ ను సన్మాన మహోత్సవా నికి ముఖ్య అతిథులు హాజరై మాట్లాడుతూ.. జెఎసి తో జరిగిన



ఒప్పందం ప్రకారం ఇ.హెచ్.యస్పై నెలలోపు ఉత్తర్వులు ఇవ్వాలని అన్నారు. గురుకుల పాఠశాలల టైం టేబుల్ మార్పు చేయడం,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించం,కె.జి.బి.వి, ఎస్ఎస్ఎ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని పేర్కొన్నారు. మేనిఫెస్టోలో తెలిపిన విధంగా సి.పి.ఎస్. రద్దు, 2003 డి.యస్.సి ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా పాత పెన్షన్ కల్పించాలని డిమాండ్ చేశారు. రవీంద్రనాథ్ ఉపాధ్యాయుడు మాత్రమే కాదు మంచి కవి అని సేవలను కొనియాడారు. అనంతరం రవీంద్రనాథ్ ని ఘనంగా సన్మానించారు.
ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుకర్ రావు బుగ్గారం మండల విద్యాధికారి వెంకటేష్ టిఎస్టి యు,మాజి సర్పంచ్ తిరుపతి,మాజీ ఎంపీటీసీ సభ్యులు మహేశ్,గ్రామ కార్యదర్శి భాస్కర్, డాక్టర్ వెంకటేశ్వర్లు,జగిత్యాల జిల్లా అధ్యక్షులు కొమురయ్యా,టి పి టి ఫ్ నాయకులు గోవర్ధన్ విశ్రాంత మండల విద్యాధికారి గాయత్రి హాజరయ్యారు.

## గాలి శివ కుమార్ రాణి నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రజా సేవకుడు మేకల నాగన్న యాదవ్

మహబూబాబాద్ జిల్లాతినిధిజన సముద్రం న్యూస్ నవంబర్ 3



మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలు గ్రామ వాస్తవ్యులు గాలి వీరేష్ వరలక్ష్మి దంపతుల కుమారుడి పెళ్లి వేడుకలు పాల్గొన్న మేకల నాగన్న యాదవ్ రాజోలు గ్రామంలో ఏ కార్యక్రమం జరిగిన తన వంతు పాత్ర పోషిస్తూ పలు కార్యక్రమాలను ముందుకు దూసుకు వెళ్తున్న రాజోలు గ్రామ ప్రజలందరూ నా కుటుంబ సభ్యులు వారి కష్ట సుఖాలలో తన వంతు సాయం అందిస్తానని అన్ని విధాల వారు రాజోలుని అభివృద్ధి చేస్తానని తన సొంత డబ్బులతో పలు గ్రామ అభివృద్ధికై కృషి చేశానని ఇంకెన్నో మంచి మంచి పనులు చేయాలని మేకల నాగన్న యాదవ్ అన్నారు గాలి శివ కుమార్ రాణి నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రజా సేవకుడు ప్రజల నాయకుడు మేకల నాగన్న యాదవ్ నూతన వధూవరులను ఆశీర్వదించి నిండు నూరేళ్లు మంచి ఆరోగ్యాలతో కలకాలం జీవించాలని వారిని ఆశీర్వదించి దీవించారు ఈ కార్యక్రమంలో వారి పడాల మల్లయ్య బొడ్డు భాస్కర్ బొడ్డు జానీ వెంకటేష్ సతీష్ గోపి రామ్మూర్తి చెవుల వెంకన్న తదితరులు పాల్గొని ఆశీర్వదించారు

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కృషితో మూడు మండల పరిషత్ నూతన భవన నిర్మాణాలకు 58 కోట్లు నిధులు మంజూరు..

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...



మధిర మండల పరిషత్ కార్యాలయ నిర్మాణానికి 21 కోట్లు మంజూరు..ఎర్రుపాలెం మండల పరిషత్ కార్యాలయానికి 18.75 కోట్లు..బోనకల్లు మండల పరిషత్ కార్యాలయానికి 18.25 కోట్లు నిధులు మంజూరు. మధిర నియోజకవర్గంలో మధిర ,ఎర్రుపాలెం, బోనకల్లు మండల పరిషత్ ల నూతన భవనాల నిర్మాణానికి లిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో 58 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయి. మధిర నియోజకవర్గం రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తయారు చేయాలని సంకల్పంతో ఇప్పటికే కోట్ల రూపాయలను వెచ్చించి మధిర నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న భట్టి విక్రమార్క నూతనంగా మరో 58 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ 58 కోట్ల రూపాయలతో మూడు మండల పరిషత్ నూతన భవనాలు నిర్మాణం త్వరలో చేపట్టనున్నారు. భట్టి విక్రమార్క చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు మధిర నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.

## యన్నం వెంకట్రావు గారి మృతదేహానికి నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దా కోట రాంబాబు.....

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్..



మధిర మున్సిపాలిటీ పరిధిలో జిలుగుమాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు యన్నం కోటేశ్వరరావు తండ్రి స్వాతంత్ర సమరయోధులు యన్నం వెంకట్రావు గారు అనారోగ్యంతో అకాల మరణం పొందగా వారి మృతదేహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబులి నివాళులు అర్పించారు. వారి మృతికి గల వివరాలు అడిగి తెలుసుకొని వారి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..... రాంబాబు వెంట పి ఏ సి ఎస్ చైర్మన్ కటికల సీతారామి రెడ్డి, ఎర్రగుంట రమేష్, షేక్ సలీం తదితరులు ఉన్నారు.....

## ఇస్రో ప్రయోగించిన CMS-3 ఉపగ్రహం విజయవంతం పట్ల సంబరాలు జరుపుకున్న భారత్ సురక్ష సమితి నాయకులు

జగిత్యాల నవంబర్ 03 జన సముద్రం జిల్లా ప్రతినిధి

అత్యంత బరువైన ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపిన భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు ఇస్రో సాధించిన విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక తహసిల్ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోడీ ఇస్రో చైర్మన్ వి. నారాయణన్ చిత్రపటానికి పాలాభిషేకం ,స్వీట్లు పంపిణీ చేసి CMS-3 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలకు భారత్ సురక్ష సమితి నాయకులు అభినందనలు తెలియజేశారు. మొట్టమొదటిసారిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన అత్యంత బరువైన సీఎంఎస్ -3 ఉపగ్రహాన్ని భరత భూమి పైనుంచి ప్రయోగించడం ఇది మొదటిసారి అని భారతదేశం సాధించిన గొప్ప ఘనత అని అన్నారు. 2013లో ప్రయోగించిన GSAT-7 స్థానంలో దీన్ని ప్రయోగించారని ఇది భారత భూభాగంతో పాటు సముద్ర తీర ప్రాంతంలో



అన్నివేళలా సేవలు అందిస్తుందని ముఖ్యంగా ఇది మన నౌకాదళానికి తగిన సమాచారాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం సాధిస్తున్న సాంకేతిక ప్రగతికి ఇది నిదర్శనమని అన్నారు... ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి కాశీనాథం, కార్యదర్శి సింగం గంగాధర్, ఉపాధ్యక్షుడు వేముల పోచమల్లు, సమరసత వేదిక జిల్లా అధ్యక్షుడు చిట్ల గంగాధర్,పట్టణ అధ్యక్షుడు బొందుకూరి శ్రీనివాస్,వేముల దేవరాజం,నరేందుల శ్రీనివాస్,గాదాసు భూమన్న,సిరిపురం గంగారం,చిలుక రాజన్న,తునికి అంజన్న,మాజీ కౌన్సిలర్ బందారు మల్లికార్జున్,భోగ దేవన్న తదితరులు పాల్గొన్నారు.

# అమరుల ఆశయ సాధనకై పూనరంకితమవుదాం

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

**రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మండల వెంకన్న పిలుపు**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 3**

మహబూబాబాద్ జిల్లా లో అమరవీరుల ఆశయ సాధనకై పునరాంకితమవుదామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మండల వెంకన్న పిలుపునిచ్చారు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నవంబర్ 1 నుంచి 9 వరకు అమరవీరుల వర్ధంతి సభ ల వారోత్సవం లో భాగంగా మహబూబాబాద్ మండలం వి ఎస్ లక్ష్మీపురం గ్రామంలో కామ్రేడ్ సురేష్ అన్న కొమ్ము కిష్టయ్య స్తూప%శీ% ల పైన, రంగసాయి పేట గ్రామంలోని కామ్రేడ్ సురేష్ అన్న స్తూపం పైన., బోడగుట్ట తండ లోని కామ్రేడ్ కేవులా స్మారక స్థూపా ల పైన పార్టీ నాయకులైన కామ్రేడ్ గుజ్జు దేవేందర్ కామ్రేడ్ కాడబోయిన శ్రీశైలం లు జెండా లను ఎగురవేశారు.సంస్మరణ సభను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మండల వెంకన్న మాట్లాడుతూ భూమికోసం భూక్తి కోసం ఈ



దేశం విముక్తి కోసం ఎందరో వీరులు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా పీడత ప్రజల కోసం అర్పించారని వీరుల త్యాగాలని మననం చేసుకుంటూ,వారి ఆశయ సాధనలో కంకణ బద్ధులమై పోరాడాలని పిలుపునిచ్చారు. అర్ధవలస అర్థ భూస్వామ్య వ్యవస్థను క్రూకటి వేళతో పికిలించి దాని స్థానంలో నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం చేయడం కోసం అనేకమంది విప్లవ వీరులు నూతన సమాజం కోసం వారి త్యాగాల బాటలో పునరక్కీతం కావాలని అన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో దున్నేవానికి భూమి కావాలని 11 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిపెట్టేన చరిత్ర విప్లవకారులదని,వారి అసమాన త్యాగాలతో గోదావరి లోయ నెత్తుటి సాక్షాలుగా నిలిచి సాధించి పెట్టిందని గుర్తు చేశారు. కామ్రేడ్స్ చంద్ర పుల్లారెడ్డి తరిమిల నాగిరెడ్డి కొల్లా వెంకయ్య చారు మజుందార్ వీరితో పాటు అనేకమంది మెరికల్ లాంటి కామ్రేడ్స్ నక్సల్ బరి శ్రీకాకుళం ముషహరి గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో అనేక మంది అమరు లయ్యారని అన్నారు. అమరుల త్యాగాలను పునికి పుచ్చుకొని,వారి ఆశయ సాధనలో పునర్ అంకితం అవుదామని పిలుపునిచ్చారు, అదే వారికి నిజమైన వారసులుగా ఉంటామని గుర్తుచేస్తూ,అమరుల త్యాగాలు ఎప్పటికీ ప్రజల హృదయాలలో సదా చిరస్మరణీ యు లుగా వెలు గొందుతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ లింగన్న పి వై ఎల్ జిల్లా కార్యదర్శి బట్టు చైతన్య వివిధ గ్రామాల నాయకులు కొండ నరసయ్య మట్టిపల్లి లింగయ్య గుండమైన సత్యనారాయణ సోమిరెడ్డి పులిగిల్ల బాలమల్లు శ్రీను లక్ష్మయ్య వీరబాబు అరుణోదయ సంస్కృతిక సమైక్య జిల్లా నాయకులు కుకముడి యాకయ్య కల్పన మునిత అనిత పద్మ సంధ్య జ్యోతి మౌనిక యుగంధర్ మహేష్ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ మృతికి సంతాపం



**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..**

దెందుకూరు వాసి, పలు ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేసిన సుపరిచితులు అమర్నేని నవీన్ కుమార్ గారు అనారోగ్య కారణంగా ఈరోజు ఉదయం మృతి చెందినారు.

# అసంపూర్తి నిర్మాణం బ్రిడ్జి వల్ల రెండు తెలుగు రాష్ట్రాల రాకపోక ఇబ్బందులు..



**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..**

మధిర నుండి ఇల్లూరు గ్రామం మీదుగా విజయవాడ వెళ్లే మార్గంలో ఇల్లూరు వాగుపై అనేక సంవత్సరాలుగా అసంపూర్తిగా నిర్మాణం జరిగిన బ్రిడ్జి కారణంగా అనేక గ్రామాల ప్రజలు రెండు రాష్ట్రాలతో రాకపోకలకే అనేక ఇబ్బందులు పాలవుతున్నారు. ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాలు మూలంగా డైవర్షన్ రోడ్డు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి టూ వీలర్స్ కూడా వెళ్లడానికి చాలా ఇబ్బందిగా మారింది. ఆర్ అండ్ బి అధికారులు కలుగజేసుకొని కనీసం ఈ డైవర్షన్ రోడ్డునైన మరమ్మతులు చేయాలని ఇల్లూరు ప్రజలు కోరుకుంటున్నారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కోసం ఏరియల్ ఎలక్ట్రోమాగ్నెటిక్ సర్వే ప్రారంభం:

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**జన సముద్రం న్యూస్ నవంబర్. 3 నల్గొండ జిల్లా. దేవరకొండ**

రాష్ట్ర ప్రగతి దిశగా అడుగులు వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం, సైన్స్ ఆధారిత పద్ధతుల్లో నీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేస్తోంది. ఈ క్రమంలో ఎస్ఎల్‌బీసీ (సజ్జల కలువ బీహెవియర్ కెనాల్) టన్నెల్ నిర్మాణ పనుల భద్రతా అంశాలపై సమగ్ర పరిశీలన కోసం ఏరియల్ ఎలక్ట్రోమాగ్నెటిక్ (హెలిబోర్న్ మాగ్నెటిక్) సర్వే నేడు ప్రారంభమైంది.ఈ సర్వేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర నీటి పారుదల మరియు సివిల్ సప్లయ్ శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ సమక్షంలో ఎన్‌జీఆర్ఐ (నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ.ఈ సర్వేలో భాగంగా 200 కిలోమీటర్ల మేర హెలికాప్టర్ ఫ్లైయింగ్ షెడ్యూల్ రూపొందించబడిందని. 24 మీటర్ల వ్యాసంతో ఉన్న స్పెషల్ ట్రాన్స్‌మిటర్ సాయంతో భూమి అడుగున 1000 మీటర్ల లోతు వరకు జియోలాజికల్ డేటా సేకరించనున్నారని



తెలిపారు. ఈ హైటెక్ సర్వే ద్వారా టన్నెల్ మార్గంలో ఉన్న షీర్‌జోన్‌లు, నీటి ప్రవాహాలు, భూగర్భ లోపాలు వంటి అంశాలను ఖచ్చితంగా గుర్తించవచ్చని అన్నారు.టన్నెల్ భద్రత, నాణ్యతకు శాస్త్రీయ ఆధారిత మానిటరింగ్ ద్వారా ఇది ప్రపంచ స్థాయి ఇంజినీరింగ్ ప్రాజెక్టుగా నిలుస్తుందని. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి అయితే అది ప్రపంచ రికార్డ్ స్థాయిలో నమోదుకానుందని తెలిపారు.2025 ఫిబ్రవరిలో జరిగిన దుర్ఘటనలో 8 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయిన ఘటన నేపథ్యంలో, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం అత్యంత జాగ్రత్తలు తీసుకుంటోందని తెలిపారు. ఈ దిశగా సాంకేతిక కమిటీ సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించగా, టన్నెల్ పనులను మరింత శాస్త్రీయంగా కొనసాగించేందుకు లెఫ్టినెంట్ జనరల్ హర్పాల్ సింగ్ ని ప్రత్యేక సలహాదారుగా, కర్నల్ పరక్షిత్ మెహ్రా గారిని టన్నెల్ స్పెషలిస్టుగా నియమించారని గుర్తు



చేశారు.టన్నెల్ నిర్మాణం విజయవంతమైతే, తెలంగాణ రాష్ట్రం ప్రపంచ ఇంజినీరింగ్ మ్యాప్‌లో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది కేవలం నీటి ప్రాజెక్టు మాత్రమే కాకుండా, తెలంగాణ ప్రజల కలల ప్రాజెక్టని అభివర్ణించాడు.దేవరకొండ, అచ్చంపేట నియోజకవర్గాల మధ్య సజావుగా అనుసంధానం ఏర్పడేలా వంతెనలు, రహదారులు,అనుబంధ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయనున్నామని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు.

ప్రజల అభివృద్ధి, ప్రాజెక్టుల భద్రత, సాంకేతిక నైపుణ్యం ఈ మూడింటిని సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నని అన్నారు.

# అమరుల త్యాగం త్యాగాల బాటలో ఉద్యమిద్దాం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 3 బయ్యారం మండలం కోటగడ్డ గ్రామ లో**




మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోటగడ్డ గ్రామ లో సిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కోటగడ్డ గ్రామంలో అమరవీరుల స్థూపంపై ఇరుప సుగుణ జెండా ఎగరవేయడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఉమ్మ గాని సత్యం మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం ఈ దేశ ప్రజలను సాగిన ఉద్యమంలో ఎంతోమంది కిశోరాలు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమానికి అర్పించాలని అన్నారు గోదావరి పరివాహక ప్రాంతంలో సిపిఎంఎల్ పార్టీ నాయకత్వంలో లక్షలాది ఎకరాల భూమిని కొట్టించి పేద ప్రజలకు సాగులోపు అందించారని ఆ తరుణంలోనే భూస్వాముల భూములు 10 లక్షల ఎకరాలు పేదలకు పంచిపెట్టిన చరిత్ర సిపిఎంఎల్ పార్టీ నాయకత్వానికి ఉందని అన్నారు నేడు దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మనుషుల మధ్య మతాన్ని కులాన్ని రెచ్చగొట్టి రాజకీయాలు చేస్తున్నారని అన్నారు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆరు హామీలు నెరవేర్చే వరకు ప్రజలతో ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు అలానే బయ్యారం మండలంలో కోటగడ్డ అమరులు ఇరుసలాపురం అమరులు పిత్తలగడ్డ బాలాజీ పేట గురిమెళ్ళ ఉప్పలపాడు రామ గుండాల కొత్తగూడెం అల్లిగూడెం ప్రాంతాలలో ఎంతో మంది ఈ ప్రజా సమస్యల పోరాట వెలుగులో తమ అమూల్యమైన అన్నారు ఒకటి నుంచి ఏడు వరకు జరుగు అమరవీరుల సంస్మన సమలో భాగంగా నేడు కోటగడ్డ గ్రామంలో ఉన్న అమరుల స్థూపాలపై జెండా ఎగరేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ నాయకులు మల్లెల సైదులు బుజ్జమ్మ మల్లెల జ్యోత్స్న ఇర్ప రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ విద్యానగర్ కొత్తగూడెం ఆధ్వర్యంలో

**సుజాతనగర్ ZPSS ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు 1969-70 ఆర్థిక సహకారం**

**జనసముద్రం న్యూస్ నవంబర్:03 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

సుజాతనగర్ లోని ఆరు అంగన్వాడీ కేంద్రాలు వేపలగడ్డ నాయకులగూడెం మొత్తం తొమ్మిది అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పలకలు బలపాలు కలర్ పెన్సిల్స్ కూర్చోవడానికి మ్యాట్లు విశ్రాంతి తీసుకోవడానికి కార్పెట్లు ఒక్కో సెంటర్ కు పది చిన్న ప్లాస్టిక్ కుర్చీలు మొత్తం 90 గర్భిణీ స్త్రీలు కొరకు ఒక్కో సెంటర్ కు రెండు పెద్ద ప్లాస్టిక్ కుర్చీలు మొత్తం 18 పదిమంది టీచర్లను ఆయాలను ఆడపడుచులుగా భావించి చీరలు అందించడం జరిగింది మొత్తం యాభై వేల రూపాయలు విలువైనవి సుజాత నగర్ రైతు వేదిక భవనం లో కార్యక్రమం ఏర్పాటు చేసి



ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ సౌరభ్ శర్మ IAS అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ దాతల సామాజిక బాధ్యతను ఔదార్యాన్ని కొనియాడారు అలాగే కొంతమంది విద్యార్థులకు వారి తల్లి తండ్రులు గౌరవ అసిస్టెంట్ కలెక్టర్ వారి పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి ఆశీస్సులు పొందారు అధ్యక్షులు శ్రీ కొల్లు నాగేశ్వరరావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సంఘం తరపున గతంలో సుజాత నగర్ హైస్కూల్ లో మినరల్ వాటర్ ప్లాంట్ విద్యార్థులకు తివాచీలు టీచర్లకు కుర్చీలు తదితర సామాగ్రి వితరణ చేయడం జరిగింది అని ప్రస్తుతం ఈ అంగన్వాడీ కేంద్రాల్లో వితరణ చేస్తున్నామని భవిష్యత్తులో కూడా మా అవకాశాన్ని బట్టి సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు

ఈ కార్యక్రమంలో స్వర్ణలత లెనినా dwo పద్మశ్రీ CDPO V స్థానిక ఏం ఆర్ ఓ కృష్ణ ప్రసాద్ సుజాతనగర్ పూర్వ విద్యార్థుల సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ పోటు రాఘవరావు సెక్రటరీ శ్రీ తిరుపతి రెడ్డి SK ఖాసిం PV రాజు BVSS రాజు రిటైర్డ్ హెడ్మాస్టర్ కేశిరెడ్డి సీనియర్ సిటిజన్స్ సెక్రటరీ సురేష్ కుమార్ సభ్యులు సామ్యూల్ శ్రీ సీతారామ శాస్త్రి విజయ మోహన్ కామేశ్వరరావు RP జోసెఫ్ బోయపాటి నాగేశ్వరరావు మైనేని నాగేశ్వరరావు గురుమూర్తి కొండ రాములు తోట సమ్మయ్య రషీద్ విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# గోదారి పల్లె బ్రిడ్జిని వెంటనే నిర్మించాలి



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 3:**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం పౌనూర్ గ్రామ పంచాయతీ పరిధి లోని గోదారిపల్లె నుండి ఎస్సీ కాలనీకీ రావాలంటే ప్రజలు ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పిడి ఎస్ యు మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు సికిందర్ అన్నారు.గోదారిపల్లె నుండి వచ్చే మార్గంలో చెరువు మత్తడి ఉండటం వల్ల వర్షాల ప్రభావంతో ప్రతి సంవత్సరం మత్తడి నుండి వరద నీరు ఎక్కువగా రోడ్డుపైకి రావడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని గ్రామస్తులు వాపోతున్న ఎవరూ పట్టించుకోవడంలేదన్నారు.స్థానిక ప్రజా ప్రతినిధులు,ఉన్నత అధికారులు స్పందించి బ్రిడ్జిని నిర్మించి సమస్యను పరిష్కరించాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం తరపున కోరుతున్నామని పి డి ఎస్ యు మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు సికిందర్ తెలిపారు.

# సిపిఐ లోకి చేరిన యువత

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 3:**

మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రం లోని భగత్ సింగ్ భవన్ లో సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తాండూర్ మండల సమావేశం సిపిఐ తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్ అధ్యక్షతన నిర్వహించగా,ముఖ్య అతిథిగా సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు,యువకులు పెద్ద సంఖ్యలో చేరగా వారికి సిపిఐ జిల్లా కార్యదర్శి



రామడుగు లక్ష్మణ్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.నాయకులు మాట్లాడుతూ...దేశ భవిష్యత్తు యువతరం మీదనే ఆధారపడి ఉందని,ప్రజాస్వామ్య సిద్ధాంతాలను అనుసరించి, అన్యాయాలను,అక్రమాలను ఎండ కడుతూ,సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మంచిర్యాల జిల్లా స్థాయి నాయకులు,కార్యవర్గ సభ్యులు,మండల స్థాయి నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట తాసిల్దార్ కి వినతి పత్రం ఇచ్చిన, బహుజన రాజాధికార సమితి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 3**

మహబూబాబాద్ మండలకి తాసిల్దారి కి బీసీలకు 42% విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ బిల్లుకై తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టాలని మహబూబాబాద్ తహసిల్దార్ కు విజ్ఞాపన పత్రం ఇచ్చిన, బహుజన రాజ్యాధికార సమితి, బీసీ, ఎస్ సి, ఎస్ టీ, జేఏసీ కమిటీ, ముంజాల రాజేందర్ గౌడ్ బీసీ 42% రిజర్వేషన్ సాధన సమితి

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో దాసరి లక్ష్మి నివాస్ మహారాజ్ డి ఎస్ పి జిల్లా ఇంచార్జ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, బీసీ, ఎస్ సి, ఎస్ టీ, జేఏసీ రాష్ట్ర కో అడినేటర్ ముంజాల రాజేందర్ గౌడ్ పాల్గొంనారు, బీసీ 42% రిజర్వేషన్ సాధన సమితి జస్టిస్ ఈశ్వరయ్య గౌడ్ బీసీ ఎస్ సి,ఎస్ టీ, జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్,రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు,గౌడ సంఘాల సమన్వయ చైర్మన్ బాలరాజు గౌడ్ ఆదేశాల మేరక మహబూబాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో 42% రిజర్వేషన్ అమలు చేయాలని విజ్ఞపన పత్రం ఇవ్వాడం జరిగింది,



ఈ విజ్ఞపన పత్రం లో రాష్ట్ర ప్రభుత్వం బిల్ నెంబర్ మూడు మరియు నాలుగు ద్వారా మార్చి 2025 లో విద్యా ఉద్యోగాలు మరియు స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు 42% పెంచుతూ ఆమోదించింది ఈ బిల్లు గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత కేంద్రానికి పంపబడి గత ఏడు నెలలుగా కేంద్రం వద్ద తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడానికి పెండింగ్లో ఉన్నాయి,రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచి తొమ్మిదవ షెడ్యూల్లో అమలు చేయించే బాధ్యతను తనపై వేసుకొని ఆ దిశగా చర్యలు చేపట్టాలని ఈ అంశంపై కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని మనవి చేస్తున్నాము, రాబోయే శితకాల పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము,

42% రిజర్వేషన్లో ఉప పవర్గీకరణ చేయాలని, అత్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా చూడాలి, కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 20 కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించిన మొదటి సంవత్సరంలో కేటాయించిన 9200 కోట్లలో కేవలం 2068 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు ఈ సంవత్సరం కూడా ఖర్చులు అలానే ఉన్నాయి. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం బీసీల విద్యా ఉపాధి హార్దిక అభివృద్ధి కోసం మొత్తం 40 కోట్లు ఖర్చు తక్షణమే అనగా ఈ ఆర్థిక సంవత్సరంలోగా ఖర్చు చేయాలని మరియు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో చేసిన అన్ని హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము,

రాష్ట్రంలో అన్ని నామినేటె పోస్టులు, కమిషన్లు,బోర్డులు మరియు సలహా మండల్లో 90 శాతం ప్రాతినిధ్యం బీసీ, ఎస్ సి, ఎస్ టీ, కు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము

ఈ కార్యక్రమంలో దాసరి లక్ష్మీనివాస్ మహారాజ్ ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు, బత్తుల కృష్ణ యాదవ్ యాదవ సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు, లింగాల వీరభద్రం గౌడ్ మోకు దెబ్బ జిల్లా అధికార ప్రతినిధి, మంగళంపల్లి రాజు మాదిగ జాగృతి జిల్లా అధ్యక్షులు, రేపల్లె నరేష్ కుమార్, రజాక సంఘం జిల్లా నాయకులు, కొడుపుకంటి శ్రీధర్ రజాక బహుజన రాజాధికార సమితి జిల్లా ఇన్చార్జి, దండం వెంకన్న, మాల కుల సంఘం జిల్లా నాయకులు బొల్లం వెంకటేష్ ఎస్సీ సెల్ యువజన నాయకులు, కారపాటి శ్రీనివాస్ మహబూబాద్ కార్మిక సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పోగొట్టుకున్న ఫోన్ భాదితుడికి అప్పగింత

**ఫోన్ అందజేసిన హెడ్ కానిస్టేబుల్ రఫీక్**
**సిఈఐఆర్ పోర్టల్ ద్వార రికవరీ**
**హర్షం వ్యక్తం చేసిన భాదితుడు**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ నవంబర్ 4)**

పెద్దేముల్ మండల కేంద్రానికీ చెందిన నాగులపల్లి చంద్రకాంత్ అనే వ్యక్తికి పోగొట్టుకున్న ఫోన్‌ను అప్పగించారు.భాదితుడు శనివారం నాడు ఫోన్ పోగొట్టుకున్నాడు.ఇదిలా ఉంటే మారుతున్న జీవన శైలికి అనుగుణంగా వచ్చే మార్పుల్లో భాగంగా మొబైల్ ఫోన్ మనిషి జీవితంలో తప్పనిసరిగా మారింది.సెల్ ఫోన్




లెకుండా రోజులు గడవని పరిస్థితి ఎదురైంది.సెల్ ఫోన్ తో అనేక మంది జీవనోపాధి కుడా పొందుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో ఎవ్వరు కుడా ఆందోలనకు గురికావోద్దని ఎస్సై వేణుకుమార్ వెల్లడించారు.కేంద్ర ప్రభుత్వం సిఈఐఆర్ పోర్టల్ అందుబాటులోకి తెచ్చింది.ఈ పోర్టల్ ద్వారా వందల సంఖ్యలో పోగొట్టుకున్న వందల ఫోన్‌లను పోలీసులు రికవరీ చేస్తున్నారు.పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్దేముల్ గ్రామానికీ చెందిన చంద్రకాంత్ ఫోన్ చోరికి గురైంది.పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ని భాధితుడు చంద్రకాంత్ కు సిఈఐఆర్ ద్వార 24 గంటల లోపు వెతికి చంద్రకాంత్ కు హెడ్ కానిస్టేబుల్ రఫీక్ మొబైల్ ఫోన్ అందిచడం జరిగిందని ఎస్సై వేణుకుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాటలాడుతూ వివిధ కారణం చేత మొబైల్స్ పోగొట్టుకున్నట్లైతే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చెయ్యాలని సూచించారు.తమ దగ్గర ఉన్నా సిఈఐఆర్ టెక్నాలజీ ద్వార ఫోన్లు రికవరీ చేసి భాధితులకు అప్పగించేందుకు కృషి చేస్తామన్నారు.24 గంటల్లో ఫోన్ ను అందించడం పట్ల బాధితుడు చంద్రకాంత్ సంతోషం వ్యక్తమ్ చేస్తూ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపాడు.

# వెయిట్ లిఫ్టింగ్ పోటీలో జమ్మికుంట విద్యార్థికి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం.

**హెచ్.ఎం. అండ్ పాఠశాల సిబ్బంది ప్రశంసల వెల్లువ.**

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 3 నవంబర్**

ఇటీవల ఎస్.జి.ఎఫ్. క్రీడలు మహబూబాబాద్ జిల్లాలోని డోర్నకల్ లో నిర్వహించిన క్రీడా పోటీలలో జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థి కె. సాయి శ్రీనిత్ (తొమ్మిదవ తరగతి) విద్యార్థికి వెయిట్ లిఫ్టింగ్ పోటీలో రెండవ స్థానం లో బహుమతి అందుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు మాట్లాడుతూ జమ్మికుంట ప్రభుత్వ (బాలురు) ఉన్నత పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు ఆటల కు నిలయంగా మారాయి. పాఠశాలలో క్రీడా నైపుణ్యాలు ఆరోగ్యానికి



ఎంతో మేలు కలిగిస్తాయని పేర్కొన్నారు.

కృత్యాలు,ప్రయోగాలు, అన్వేషణల ద్వారా నేర్చుకోవడమే విద్య.

క్రీడా విద్య ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసే దిశగా పిడి (ఫిజికల్ డైరెక్టర్) మేడం ఎం. ప్రేమలత కృషి చేశారు.

స్పోర్ట్స్ కోటాలో కూడా విద్యార్థినీ, విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు అని ఈ



సందర్భంగా గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు సిబ్బంది వి.సంతోష్ కుమార్, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్, సమ్మయ్య, ప్రభాకర్, యం.శ్రీనివాస్ యేసుమని, వనజ, జ్యోతి, లక్ష్మీ, ఎం.స్వామి, కె. సంపత్,డి.వరదరాజు, రాం. రాజయ్య తదితరులు విద్యార్థి (సాయి శ్రీనిథ్) కి ప్రశంసలు (అభినందనలు) తెలిపారు.

# మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఇద్దరు బదిలీ ఇద్దరు నియామకం

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 03**

మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో డిప్యూటేషన్ పై వచ్చిన ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు (గత శనివారం ఇద్దరు జూనియర్ అసిస్టెంట్ల బదిలీ)మల్కాజిగిరి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్లుగా పనిచేసిన నరేందర్ మరియు వినోద్ గతంలో గ్రూప్ 2 ఎగ్జామ్స్ లో ఉద్యోగ నియామకం వచ్చినందువలన నరేందర్ వరంగల్ కి బదిలీ అవ్వడం మరియు వినోద్ సెక్రటేరియట్ కు బదిలీ అయినట్టు సమాచారం ఇచ్చారు. వీరి స్థానంలో



సోమవారం నాడు మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఇద్దరు జూనియర్ అసిస్టెంట్ లైన సాయి తేజ మరియు ఎస్ సంపత్ సాండీ జోయి నియామకం అయినట్లు తెలియజేశారు. గతంలో సాయి తేజ రిజిస్ట్రేషన్ కార్యాలయం కూకట్పల్లిలో పనిచేసి నేడు మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయనికి డిప్యూటేషన్ పై రావడం అదే విధంగా ఎస్ సంపత్ సాండీ జోయి గతంలో షామీర్పేట్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పనిచేసి నేడు మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయానికి డిప్యూటేషన్పై రావడం జరిగినదని తెలియజేశారు. అదేవిధంగా తమ విధులని సక్రమంగా, నిబద్ధతతో చేయటమే కాకుండా ప్రభుత్వానికి మరియు సబ్ రిజిస్ట్రార్కి ఎటువంటి చెడ్డ పేరు రాకుండా తమావిధులు నిర్వహిస్తామని వారు తెలియజేశారు.

# ఇందిరమ్మా ఇండ్లు ఇవ్వాలి

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్

**జన సముద్రం న్యూస్ 3 నవంబర్ బిజినపల్లి మండల**

బిజినాపల్లి మండల కేంద్రంలో అధిక వర్షాలతో పేదల ఇండ్లు కూలిపోయాయని నిరాశ్రయులుగా మారారని వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని



సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్ డిమాండ్ చేశారు సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో బిజీనాపల్లి ఎమ్మార్వో కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అధిక వర్షాలతో అనేక ఇండ్లు కూలిపోయాయని ఉండడానికి ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అనేక ఇండ్లు కూలడానికి కూడా సిద్ధంగా ఉన్నాయని అటువంటి ఇండ్లను అధికారులు సర్వే నిర్వహించి వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ నిబంధనలు పక్కకు పెట్టి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు ఇందిరమ్మ ఇండ్ల సహాయాన్ని కూడా ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచాలని పెరిగిన ధరలతో ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షల రూపాయలు ఎక్కడ కూడా సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కేశ చంద్రశేఖర్ మల్లేష్ రాములు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# స్కాలర్షిప్లు విడుదల చేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ముట్టడి

**రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి**

**ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 3**

మహబూబాబాద్ జిల్లా లో ముట్టడి అనంతరం మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ కు వినతి పత్రం అందజేత తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 8500 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుండి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ,అనంతరం కార్యాలయ ముట్టడి చేసారు..






క్యాంపులోకి వెళ్లే ఎస్.ఎఫ్.ఐ నేతలను పోలిసులు అడ్డుకున్నారు..అనంతరం పత్యేకంగా ఎమ్మెల్యే మురళి నాయక్ కలిసి వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు.. ప్రజా పాలనలో చదువుకోడానికి నిధులు లేక ,విద్యార్దులకు బిక్షాటన చేయాల్సిన దిక్కు వచ్చింది అని మండిపడ్డారు ...పెండింగ్ లో స్కాలర్షిప్ మరియు రియాంబర్స్మెంట్ ఉండడంవల్ల పేద విద్యార్థులకు చదువు అందని ద్రాక్షగా మారిందని విమర్శించారు.. ప్రైవేట్ కళాశాలలో స్కాలర్షిప్లు విడుదల కాకపోవడం వల్ల విద్యార్థుల దగ్గర నుండి బలవంతంగా వసూలు చేస్తున్నారని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.. విజిలెన్స్ దాడుల పేరుతో ప్రవేట్ కార్పొరేట్ కాలేజీలను ఇబ్బందుల గురిచేస్తున్నారని అన్నారు..ప్రభుత్వం వెంటనే స్పదించకపోతే రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే విధంగా విద్యార్థులు వ్యవహరించాల్సి ఉంటుందని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భాష పవన్, గుండ్ల రాకేష్ పట్టణ నాయకులు తాజ్ ,వీరేందర్ ,మహేష్, యాకన్న సాగర్, మహేష్, ప్రవీణ్ ,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజలను మోసం చేసే పార్టీకి కాదు

**ప్రజల సంక్షేమానికై పనిచేసే బిఆర్ఎస్ పార్టీని గెలిపించండి**

**-బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి**



**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.03)**
**జనసముద్రం న్యూస్ భువనగిరి:-**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార పర్వంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డితో,మరియు 127 డివిజన్ కార్పొరేటర్ బి విజయ్ శేఖర్ గౌడ్ కలిసి సోమవారం రోజున బోరబండ డివిజన్ లోని స్వరాజ్ నగర్,బంజారానగర్ బూత్ నంబర్ 322,330,331,332,333 లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన వాగ్దానాలతో పాటు ఎన్నికల్లో హామీ ఇవ్వని ఎన్నో పనులను,పథకాలను ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికై కృషిచేసిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని,ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి మాగంటి గోపీనాథ్ చేసిన సేవలు మరువలేనివని,గోపీనాథ్ సేవలు కొనసాగాలంటే నవంబర్ 11న జరిగే ఎన్నికల్లో 3వ నెంబర్ పై ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బూత్ కమిటీ సభ్యులు,బిఆర్ఎస్ నాయకులు,బిఆర్ఎస్ పార్టీ భువనగిరి,కుత్బుల్లాపూర్,ఇంచార్జ్ లు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో గడపగడప ప్రచారం నిర్వహించిన పోత్నక్ ప్రమోద్ కుమార్

**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.03)**

జనసముద్రం న్యూస్ భువనగిరి:-జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ సోమాజిగూడ డివిజన్ లో మిత్ర పక్షం అయినటువంటి సిపిఐ పార్టీ నాయకులతో కలిసి గడపగడప ప్రచారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవా దళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్,భువనగిరి పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్,ఉపేందర్,శ్రావణ్,282 బూత్ కమిటీ సభ్యులు కార్తీక్ యాదవ్,శ్రవణ్ కుమార్,ప్రేమ్ కుమార్ గౌడ్,శివకుమార్,టిప్పు సుల్తాన్,పరాన్,టాకూరిప్రకాష్,సిపిఐ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.





# యర్రబాలెం లో నూతన ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి జరిగిన భూమి పూజా కార్యక్రమం



**జనసముద్రంన్యూస్ , వెల్దుర్తి మండలం , నవంబర్ 3 :**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు పంచాయతీ లో గల యర్రబాలెం గ్రామంలోని బొడ్రాయి సెంటర్ నందు గల రాములవారి గుడి ఎదురుగా నూతనంగా నిర్మించే ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణానికి 3.11.2025 అనగా కార్తీక సోమవారం భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల వెంకటేశ్వర్లు దంపతులు, నలబోతుల రవి దంపతులు, రాయంకుల పెద్ద నాసరయ్య గారి వెంకట్రావు దంపతులు, ఆవుల వెంకట కృష్ణారావు దంపతులు, పురోహితులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పై ఏర్పడిన రోడ్డు గుంతలను పూడ్చాలి

## ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన స.హ.చట్టం కార్యకర్త సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ



**జనసముద్రం న్యూస్ : నవంబర్ 3 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**
పెద్దపల్లి జిల్లా కేంద్రానికి 1 కిలోమీటర్ దూరంలో గల రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై ఏర్పడిన గుంతల కారణంగ రాత్రి సమయంలో ఫ్లైఓవర్ పైనుంచి వెళ్లే , వచ్చే వాహనదారులకు ఈ గుంతల వలన వాహన ప్రమాదాలు జరిపే అవకాశం ఉందని అలాగే వేగంగా వెళ్లే వాహనాలకు ఈ గుంతల కారణంగా అనుకోకుండా ప్రమాదాలు జరుగుతాయని ప్రజా ప్రయోజనార్థం గుంతల సమస్యను పరిష్కరించాలని ఫ్లైఓవర్ పై ఏర్పడిన గుంతలను పూడ్చాలని స.హ చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ తేదీ : 3 నవంబర్ 2025 సోమవారం రోజు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు కి ఫిర్యాదు దరఖాస్తు చేశారు. ఆ ఫిర్యాదు పై ఈఈ ఆర్అండ్ బి జిల్లా శాఖకి రాస్తూ అవసరమైన తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ఈ సందర్భంగా బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పై రోడ్డు గుంతలు ఏంటి ? సంబంధిత జిల్లా శాఖ అధికారులు ఏం చేస్తున్నారు ? ఈ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పై లైట్స్ లేని కారణంగా రాత్రి సమయంలో వెళ్లే వాహనదారులు గుంతలపై నుంచి వెళితే వాహనం పై నుండి పడిపోతే ఎలా ? శారీరక గాయాలు అవుతాయి. కొన్ని సందర్భాల్లో వాహనదారులు ఈ గుంతలను తప్పించి పక్కనుండి వెళ్లే క్రమంలో ఎదురుగా వచ్చే వాహనం ఢీకొంటే ఎలా ? ప్రాణాలు పోతాయి. అసలు జిల్లా కేంద్రంలో రోడ్ల నిర్వహణ ఇలా ఉంటే ఎలా ? ఇకనైనా తన ఫిర్యాదు పై సంబంధిత శాఖ అధికారులు స్పందించి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పై ఏర్పడిన రోడ్డు గుంతలను త్వరితగతిన వేగంగా పూడ్చాలని వాహనదారులకు సురక్షిత ప్రయాణం అయ్యేలా చేయాలని బొబ్బిలి సత్యనారాయణ తెలిపారు.

# ఎనికేపాడులో పొదిలి శ్రీను బాబు జన్మదిన వేడుకలు: పారిశుద్ధ్య కార్మికులకు వస్త్ర దానం





**ఎనికేపాడు (విజయవాడ రూరల్): జనసముద్రం ప్రతినిధి సురేష్**
ఎనికేపాడు గ్రామ పంచాయతీ తెలుగుదేశం 12వ వార్డ్ నెంబర్పొదిలి శ్రీను బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం నాడు పారిశుద్ధ్య కార్మికులందరికీ నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. సమాజ సేవలో నిరంతరం శ్రమిస్తున్న కార్మికులకు గౌరవ సూచకంగా ఆయన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
?శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు ?శ్రీను బాబు చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు, నాయకులు అభినందించారు.
ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా గ్రామ ప్రెసిడెంట్ రాచమల్ల పూర్ణ, కోనేరు పెదబాబు, కోనేరు చినబాబు, నారాయణరావు, జనసేన విజయవాడ రూరల్ మండల అధ్యక్షులు పొదిలి దుర్గారావు, ఎంపీటీసీ గంగుల శ్రీను, వార్డు నెంబర్లు జైపాల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు పొదిలి లలిత, ఎనికేపాడు పంచాయతీ సెక్రటరీ విద్యాధర్, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ, డోక్రాసభ్యులు,కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.
?శ్రీను బాబు మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగాలని పలువురు ఆకాంక్షించారు.

# శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 19వ రోజు అన్నదానం సందర్భంగా కర్రి నారాయణ రెడ్డి శ్రీమతి లక్ష్మీకాంతం దంపతులచే స్వాములుకి అన్నదానం



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,నవంబర్:03**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు.19వరోజు అన్నదానకార్యక్రమంలో భాగంగా కర్రి నారాయణ రెడ్డి శ్రీమతి లక్ష్మీకాంతం దంపతులు వారి కుమారుడు కర్రి అవినాష్ కుమార్ రెడ్డి శ్రీమతి పూర్ణ కళ్యాణి దంపతులు వారి మనవడు గగన్ రెడ్డి మరియు వారి కుటుంబసభ్యులుతో స్వాములు కి అన్నదానం జరిపించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతూ అన్నదానంలో సుమారుగా 130 మంది స్వాములు పాల్గొన్నారు.
అని ఈ సందర్భంగాఅన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు...

# శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకాలు



**దొనకొండ నవంబర్ 3 జన సముద్రం :**
మండల కేంద్రంలోని విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో కార్తీక సోమవారం పురస్కరించుకొని వేం చేసియున్న శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారికి తెల్లవారుజామున 4 గంటల నుండి మహన్యాస పూర్వకంగా నమక చమకాలతో పంచామృత అభిషేకాలు నిర్వహించడం జరిగింది అధిక సంఖ్యలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించి అభిషేక కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంనారు వచ్చిన భక్తులకు మణిబాబు శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# చేవెళ్లలో ఘోర రోడ్డు ప్రమాదం ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన టిప్పర్ లారీ

## ప్రమాదంలో 24 మంది మృతి చెందారు







**చేవెళ్ల జనసముద్రం న్యూస్ (నవంబర్ 03):**
చేవెళ్ల మండలం ఖానాపురం గేట్ వద్ద ఎర్లీ మార్నింగ్ జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదానికి కారణమైంది. ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సు మరియు టిప్పర్ లారీ ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదంలో 24 మంది మృతి చెందారు. 10 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో దాదాపు 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను స్థానికులు, పోలీసులు సహాయంతో చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కొంతమంది గాయపడిన వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, బస్సు హైదరాబాద్ నుండి వనపర్తి వైపు వెళ్తుండగా, ఎదురు దిశనుంచి వచ్చిన టిప్పర్ లారీ వేగంగా ఢీకొన్నట్లు తెలిసింది. ఢీ బలానికి బస్సు ముందుభాగం పూర్తిగా ధ్వంసమై, ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదం కారణంగా రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని గాయపడిన వారిని రక్షించేందుకు చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణం ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమై ఉండొచ్చని ప్రాథమిక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

**బస్సు ప్రమాదం దురదృష్టకరం పొన్నం ప్రభాకర్**

**ఇలా జరగడం చాలా బాధాకరం**

జరిగిన కంకర టిప్పర్, ఆర్టీసీ బస్సు ప్రమాదం జరుగగా కొంత మంది చనిపోయారు. మంత్రి వర్యులు "పొన్నం ప్రభాకర్", ప్రభుత్వ చీఫ్ విప్ "పట్నం మహేందర్ రెడ్డి", చేవెళ్ల మాజీ ఎంపీ "గడ్డం రంజిత్ రెడ్డి" , తాండూరు శాసనసభ్యులు "మనోహర్ రెడ్డి" ,
చేవెళ్ల శాసనసభ్యులు "కాలే యాదయ్య" చేవెళ్ళ ప్రభుత్వ ఆస్పత్రిలో మృతదేహాలను సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.
మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ స్థితిగతులు తెలుసుకున్నారు. బాధలో ఉన్న కుటుంబాలకు తన సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే , ప్రభుత్వం తరఫున అవసరమైన సాయం అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

**బస్సు ప్రమాదంపై విచారణకు ఆదేశించిన తెలంగాణ ప్రభుత్వం..**

మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్?గ్రేషియా.. క్షతగాత్రులకు రూ. 2 లక్షల ఆర్థిక సాయం.. బస్సు ప్రమాదంపై మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు, డీజీపీ, సీపీల టెలీకాన్ఫరెన్స్. అనంతరం ఆస్పత్రికి చేరుకుని బాధితులను పరామర్శించారు.

# పదవులకు వన్నె తేవాలి,,

- నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి,,
- వచ్చిన అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలి
- ఒంటిమిట్ట సింగల్ విండో ప్రమాణ స్వీకారోత్సవమూలో రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు
- రాజంపేట పార్లమెంట్ జనసేన సమన్వయకర్త అధికారి కృష్ణ.







**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, నవంబర్ 3:**
తమకు ఇచ్చిన పదవులను సద్వినియోగపరచుకొని, పదవికి వన్నె తెచ్చి అందరి మన్ననలు పొందాలని రాజంపేట టీడీపీ ఇంచార్జి శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.
సోమవారం ఒంటిమిట్ట మండలం ఏకశిలా నగరం శ్రీ కోదండ రామస్వామి పాదాల చెంత ఒంటిమిట్ట సింగల్ విండో చైర్మన్ గా కూటమి ప్రభుత్వానికి చెందిన జనసేన పార్టీ నాయకులు జయకృష్ణ డైరెక్టర్లుగా బోడిచర్ల శివ శ్రీనివాస్, గగుటూరి మౌలాలి,వారిప్రమాణస్వీకారోత్సవానికిముఖ్యఅతిథి గా రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు హాజరై వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ ఒంటిమిట్ట ప్రజలకు రైతులకు అందుబాటులో ఉండి మీ పదవికి న్యాయం చేస్తూ రైతుల రుణాలు కానీ వారి అర్హతను బట్టి వారికి సాయం చేసి మీ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని కోరడమైనది. అంతేకాకుండా కూటమి ప్రభుత్వంలో మూడు పార్టీలకు చెందిన నాయకులు వర్గ విభేదాలు పక్కనబెట్టి అందరం కలిసి మెలిసి పని చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ ఒక తాటి పైకి వచ్చి కలిసిమెలిసి పనిచేయాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త అధికారి కృష్ణ జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డిఒంటిమిట్ట మండల టిడిపి అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ బొబ్బిలి రాయుడు క్లస్టర్ ఇంచార్జిలు, కూటమి ప్రభుత్వ ముఖ్య నాయకులు జనసేన నాయకులు బిజెపి నాయకులు సింగల్ విండో అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# పీలేరు రెవెన్యూ డివిజన్ కోసం విద్యార్థుల సంఘీభావ ర్యాలీ





**జనసముద్రం న్యూస్, మదనపల్లి,పీలేరు, నవంబర్ 3:**
పీలేరు ను రెవెన్యూ డివిజన్గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షకు విద్యార్థి సంఘాలు సంఘీభావం ప్రకటించాయి. పీలేరు రెవెన్యూ డివిజన్ సాధన సమితి జిల్లా కన్వీనర్ నడిమి కంద్రిక సుధాకర్ బాబు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉద్యమం ఐదవ రోజుకు చేరింది. డీబీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు బద్దే భాను ప్రకాష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుబ్బా శ్రీకాంత్, వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు మాల తోటి నరేష్ల నేతృత్వంలో విద్యార్థులు అంబేద్కర్ సర్కిల్ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి "పీలేరు రెవెన్యూ డివిజన్ కావాలి" అని నినాదాలు చేశారు. కార్యక్రమంలో మాట్లాడిన భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలకుంట శ్రీనివాసులు, మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తుమ్మల ధరణికుమార్, మాదిగ దళ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ముల్లంగి చంద్రయ్య లు మాట్లాడుతూ "మంత్రివర్గ ఉప సంఘం సూచన మేరకు ఈనెల 10న జరిగే మంత్రివర్గ సమావేశంలో పీలేరు రెవెన్యూ డివిజన్కు ఆమోదం తెలపాలి" అని ప్రభుత్వాన్ని కోరారు. పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాలతో పాటు పుంగనూరు నియోజకవర్గంలోని సదుం, సోమల, పులిచెర్ల, రొంపిచెర్ల మరియు చంద్రగిరి నియోజకవర్గంలోని ఎర్రవారిపాలెం, చిన్నగొట్టిగల్లు మండలాలను కలిపి పీలేరు కేంద్రంగా కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం పరిపాలనా సౌకర్యానికి అనుకూలమని వారు పేర్కొన్నారు. బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యుడు బి. చంద్రశేఖర్ రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకుడు అల్లావుద్దీన్ దీక్ష శిబిరానికి వచ్చి సంఘీభావం ప్రకటించి, నాయకులకు నిమ్మరసం అందించి దీక్ష విరమింప చేశారు. భవిష్యత్ కార్యాచరణలో భాగంగా మంత్రివర్గ ఉపసంఘ సభ్యులను విజయవాడలో కలిసి వినతిపత్రం సమర్పించాలనే నిర్ణయం తీసుకున్నట్లు సాధన సమితి ప్రకటించింది. దీక్షలో చీకటపల్లి రామాంజులు, అమృతపురి మల్లికార్జున, వగళ్ల ఆంజనేయులు, ముల్లంగి గురవయ్య, పల్లె పోగు హరినాధ, తిమ్మయ్య, ప్రసాద్, నాగలేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కారంపూడి పల్నాటి ఉత్సవాల పై ఆర్డీఓ అధ్యక్షతన గురజాలలో నేడు జరుగనున్న సమన్వయ సమావేశం

- సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరుకావాలి
- మీడియాతో కారంపూడి తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్



**జనసముద్రంన్యూస్ , కారంపూడి, నవంబర్ 3**
ఈ నెల (నవంబర్) 19వ తేదీ నుండి 23వ తేదీ వరకు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడిలోని వీర్లగుడి ప్రాంగణంలో జరిగే పల్నాటి వీరారాధన ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలనే ఉద్దేశంతో 4వ తేదీ మంగళవారం గురజాల రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో రెవిన్యూ డివిజన్ అధికారి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సమన్వయసమావేశంనిర్వహించడం జరుగుతుందని కారంపూడి తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ సోమవారం ఒక ప్రకటన ద్వారా మీడియాకు తెలిపారు. ఈ సమావేశంలో మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొంటారని కావున కారంపూడి మండలం నందు వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు స్వచ్ఛందసంస్థలకు సంబంధించిన సభ్యులు పాల్గొని ఉత్సవాలకు చేపట్టవలసిన పనుల పై ప్రణాళికను సిద్ధం చేసుకొని తప్పక ఈ సమావేశానికి హాజరుకావాలని అయన కోరారు.

# మన దేశ మహిళల సత్తాను ప్రపంచానికి చాటారు : యార్లగడ్డ

**గన్నవరం : గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జ్ జనసముద్రం ప్రతినిధి సురేష్**

భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచకప్ గెలవటం ద్వారా మన దేశ మహిళల సత్తాను ప్రపంచానికి చాటి చెప్పారని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ భారత మహిళా క్రికెట్ జట్టు ను కొనియాడారు. మహిళల క్రికెట్ ప్రపంచ కప్ టోర్నమెంట్లో సత్తా చాటిన మన దేశ మహిళా క్రికెట్ జట్టును యార్లగడ్డ సోమవారం ఓప్రకటన లో అభినందించారు. లీగ్ దశలో పరాజయాలు ఎదురైనా కుంగిపోకుండా జట్టులోని క్రీడాకారులు అందరూ సమిష్టిగా కృషి చేసి ఈ ఘనత సాధించారని, వీరి పోరాటపటిమ దేశంలోని యువతకు, మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.

అన్ని రంగాల్లో దూసుకుపోతున్న దేశంలోని మహిళా శక్తికి ఈ విజయం ప్రతీకగా నిలుస్తుందని,

ఈ విజయంతో ప్రపంచ పటంలో మరోసారి మన దేశ మహిళల ఖ్యాతి ఇనుమడించిందన్నారు. ఇదే రీతిలో విజయాలు సాధిస్తూ ప్రపంచంలోనే మేటిజట్టుగా కొనసాగాలని ఎమ్మెల్యే వెంకట్రావ్ ఆకాంక్షించారు.

# భారత మహిళా జట్టు కు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, మాచర్ల, నవంబర్ 3:**

ప్రపంచ కప్ ఫైనల్లో దక్షిణాఫ్రికా దేశం పై అద్భుతమైన విజయం సాధించిన భారత మహిళల జట్టు కు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి తన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ అంకితభావం, సమిష్టి కృషి , పోరాట స్ఫూర్తి దేశాన్ని గర్వపడేలా చేశాయి అని అన్నారు.

# కరాటే పోటీలలో విజయం సాధించిన నవభారత్ విద్యార్థులు






**విజయవాడ నవంబర్ 03 ( జనసముద్రం ప్రతినిధి సురేష్ )**

విజయవాడలో ఆదివారం నాడు జరిగిన అస్మాకప్ నేషనల్ ఓపెన్ కుంగ్ ఫు కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొన్న తమ విద్యార్థులకు నలుగురికి వెండి పథకాలు 11 మందికి కాంస్య పథకాలు మొత్తం 15 పథకాలు సాధించినట్లు ముస్తాబాద్ నవభారత్ హై స్కూల్ ప్రిన్సిపల్ షేక్ ఇమామ్ తెలియజేశారు.

వెండి పతకాలు సాధించిన విద్యార్థులు , హనీ, సుమశ్రీ, సౌమ్యశ్రీ, సోఫియా, కాంస్య పథకాలు సాధించిన విద్యార్థులు, మాన్విత లక్ష్మి, దివ్య, రేష్మ, షేక్ మున్నాఫ్, మనోజ్, మెర్సీ, మేము సుకీర్త రెజీనా, బెన్నీ, సఫ్రీన్, స్నేహలత. విద్యార్థులను ట్రైన్ చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు లూఫాస్ పాల్ గకి అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ షేక్ జఖీరా సుల్తానా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జీవన వృక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ.



**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.అక్టోబర్,తేది3**

అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం,రొబ్బసింగి, గదబపాలెం గ్రామాలలో జీవన వృక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కోరుప్రోలు రమణబాబు ఆధ్వర్యంలో రైతులకు ఉచిత జీడీ మామిడి, స్కూల్ ఉన్న పిల్లలకు జామ మొక్కలు పంపిణీచేశారు.ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటుదాం, పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో కార్యక్రమం ప్రారంభించారు.ఈ సమావేశంలో రొబ్బసింగి, గదబపాలెం పాఠశాలల ఉపాధ్యాయులు గోరా పంతులు బాబు,కూడా పద్మ, ట్రస్ట్ కార్యదర్శి గోరా సూరిబాబు, సర్పంచ్ ఉల్లి నరసమ్మ,రెండు గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి నవంబర్ 03**



చింతలపూడి వికేయం ఫంక్షన్ హాల్లో పోలీస్ శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రోషన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సరైన సమయంలో రక్తం దొరకక కొంతమంది ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది కనుక,రక్తాన్ని దానంగా ఇవ్వడం వల్ల ఇంకొకరి ప్రాణాన్ని కాపాడవచ్చు అని అన్నారు. యువకులు, విద్యార్థులు, పోలీసులు రక్తదానం చేయటం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో సిఐ క్రాంతికుమార్, ఎస్సైలు సతీష్ కుమార్, వెంకన్న, పోలీస్ సిబ్బంది, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శివారెడ్డి, మోహన్ రెడ్డిలను పరామర్శించిన మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**రామాపురం జనసముద్రం న్యూస్ నవంబర్ 3**

రామాపురం మండలం, రాచపల్లె గ్రామం, బాలిరెడ్డిగారిపల్లెలో గల టిడిపి కార్యకర్తలు శివారెడ్డి, మోహన్ రెడ్డి లు ఇటీవల ప్రమాదం జరిగి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి ఇంటి కి వెళ్లి పరామర్శించి, వారికి ధైర్యం చెప్పిన రాయచోటి నియోజకవర్గ టిడిపి యువ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి .

ఈ కార్యక్రమంలో రామాపురం మండల గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# రహదారి లేని గొడుగులమ్మ బంధ గ్రామం

## -ఆధునిక యుగంలోనూ ఆదివాసీల దుర్భర జీవనం.



**కొయ్యూరుజనసముద్రం న్యూస్. అక్టోబర్,తేది)3**

అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పరుగులు పెడుతున్న సమాజంలోనూ కొందరు ఇప్పటికీ మూల అవసరాలకే దూరంగా జీవిస్తున్నారు. అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలంలోని మంప పంచాయతీ పరిధిలో ఉన్న గొడుగులమ్మ బంధ గ్రామ ఆదివాసీల పరిస్థితి ఈ రోజుకీ దయనీయంగా ఉంది.సుమారు 50 ఏళ్లుగా అక్కడ స్థిర నివాసముంటున్న 30 పీవీటీజీ కుటుంబాలు నేటికీ రహదారి,

తాగునీరు,వైద్య సదుపాయాలు వంటి కనీస వసతులను కూడా నోచుకోలేకపోతున్నాయి.

గ్రామానికి చేరుకోవాలంటే అల్లూరి సీతారామరాజు గోలి దగ్గర నుంచి నాలుగు కిలోమీటర్లు నడిచి వెళ్లాలి.రహదారి లేక డోలిమోతలే ఆధారం,తిండి గింజలు,రేషన్ సరుకులు,అంగన్వాడీ సామగ్రి వంటి వాటిని గుర్రలపై మోసుకెళ్లడం గ్రామస్థుల దినచర్యగా మారిపోయింది.గ్రామ యువకుడు రేషన్ తీసుకోవడం కోసం లేదా అవసరమైన వస్తువుల కోసం మంప గ్రామానికి బయలుదేరితే, కొండలు ఎక్కుతూ బరువులు మోసి తీవ్ర శ్రమ పడాల్సిన పరిస్థితి.రహదారిలేకఆరోగ్యసమస్యలుఎదుర్కొంటున్న వారికి వైద్య సేవలు అందించడం దాదాపు అసాధ్యం అవుతోంది.

ప్రభుత్వానికి, స్థానిక అధికారులకు అనేకసార్లు విన్నవించిన ఫలితం లేకపోయిందని గ్రామ యువకులు గెమ్మెలిసత్తిబాబు,కామేశ్వరరావు,

లక్ష్మణరావు, బింగునాయుడు తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు దయ చూపి రోడ్లు వేయించి, కనీస వసతులు కల్పించాలని కోరుతున్నారు.

# నాగిరెడ్డిగూడెంలో ఎక్సైంజ్ వారు దాడులు

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి నవంబర్ 3:**

చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామం లో నాటు సారాయి స్థావరాలపై దాడులు నిర్వహించగా చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వడిత్య రమ్య అను మహిళ ని (04) లీటర్ల నాటు సారాయితో అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేయడమైనది. అలాగే చింతలపూడి మండలం రేచర్ల గ్రామంలో బెల్ట్ షాపులు పై దాడులు నిర్వహించగా జరపాల ధనలక్ష్మి అను మహిళ వద్ద నుండి (06) మద్యం సీసాలు స్వాదినపరచుకుని కేసు నమోదు చేయడమైనది. అలాగే చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వడిత్య చిలకమ్మా అనే మహిళని చింతలపూడి తహసీల్దార్ ఎదుట హాజరు పరిచినట్లు ఎక్సైజ్ సి ఐ అశోక్ తెలిపారు. తహసీల్దార్ ఆ మహిళ పై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్ ఐ అబ్దుల్ ఖలీల్ మరియు ఎస్ ఐ జె. జగ్గారావు మరియు సిబ్బంది మరియు ఎన్ఫోర్స్మెంట్ సి ఐ



భోగేశ్వరరావు మరియు సిబ్బంది మరియు ఈ ఎస్ టి ఫ్ ఎసై ఆరిఫ్ మరియు సిబ్బంది పాల్గొన్నారని సి. ఐ అయిన పి.అశోక్ తెలిపినారు!





**- కూటమి ప్రభుత్వం హయాంలో రెండు కొత్త భవనాల మంజూరు**

**- ప్రజలు, నాయకులు హర్షం వ్యక్తం**

# బట్టపనుకుల గ్రామంలో అభివృద్ధి పథంలో ముందడుగు

**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.అక్టోబర్,తేది 3**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం బట్టపనుకుల పంచాయతీ అభివృద్ధి దిశగా మరో ముందడుగు వేసింది. బట్టపనుకుల పాత పంచాయతీ స్థలంలో ఒక కొత్త ప్రాథమిక పాఠశాల భవనం మరియు పంచాయతీ కార్యాలయ భవనం మంజూరు కావడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ రెండు భవనాల మంజూరును కూటమి ప్రభుత్వం పాలనలో సాధించగలిగామని స్థానిక నాయకులు తెలిపారు. “మా పంచాయతీ ఒక దిక్కు చూసింది, ఇది అభివృద్ధికి నాంది” అని నాయకులు అన్నారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వైఎస్ఆర్సీపీ పంచాయతీ అధ్యక్షుడు దేశగిరి బాలకృష్ణ చేతుల మీదుగాభవనాలశంకుస్థాపనకార్యక్రమంనిర్వహించారు.తెలుగుదేశం పార్టీ పంచాయతీ అధ్యక్షుడు, పేసా అధ్యక్షుడు రంజిత్ కుమార్, జనసేన పార్టీ పంచాయతీ అధ్యక్షుడు తూబే రమేష్ మాట్లాడుతూ ు “ఇది మా గ్రామ ప్రజల చిరకాల స్వప్నం నెరవేర్చిన ఘడియని,భవిష్యత్తులోమరిన్నిఅభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తాము” అన్నారు.

కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు

# నవంబర్ 8, 9 తేదీలలో దరిశిలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలకు తరలిరండి

**దొనకొండ నవంబర్ 3 జనసముద్రం :**

మండలంలో కార్మిక వర్గ హక్కుల కోసం పోరాడుతున్న సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కార్మిక కర్షక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం మహాసభల కరపత్రాలను మండల కేంద్రమైన దొనకొండలో పంచాయతీ కార్మికులు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు సిఐటియు మండల కన్వీనర్ చిరుపల్లి. అంజయ్య మాట్లాడుతూ శ్రామిక వర్గ విముక్తి లక్ష్యంగా 1970 లో ఏర్పడిన సిఐటియు కార్మిక వర్గ హక్కులు సాధన కోసం, చట్టాల సంరక్షణ కోసం సమరశీల పోరాటాలు సాగిస్తున్నదని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ అనుకూల ప్రైవేటీకరణ విధానాలను, వ్యవసాయ రంగాన్ని దివాల తీయించే విధానాలను అనుసరిస్తున్నదని అన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులు చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వాతంత్రానికి పూర్వం నుండి విరోచత పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 కోడ్లుగా మార్చారని అన్నారు. తరతరాలుగా కార్మిక వర్గం, దేశ ప్రజలు త్యాగాలతో స్థాపించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను అడ్డగోలుగా మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు అమ్ముతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూటికి 60 శాతం పైగా



గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న రైతు, కూలీలను సంక్షోభంలోకి నడుతున్నారని అన్నారు. గ్రామీణ పేదలకు ఆసరాగా ఉన్నఉపాధిహామీచట్టానికితూట్లు పొడుస్తున్నారన్నారు. ఈ దుర్మార్గ విధానాలపై ప్రజలు పోరాటాల్లోకి వస్తుంటే వారిని ప్రక్కదారి పట్టించేందుకు మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. దేశంలో లౌకిక రాజ్యాంగం, ప్రజాస్వామిక విలువలు పతనం అవుతున్నాయని అన్నారు.

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల నాడు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందని అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బంది వేతనాలు పెంచలేదని, రెగ్యులరైజేషన్ ఊసే లేదని, స్కీం వర్కర్ల వేతనాల పెంపుదల, ఉద్యోగ భద్రత, చట్టబద్ధ సౌకర్యాలు అమలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ఎనిమిది గంటల పని దినాన్ని సవరించి 13 గంటలకు పెంచే చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నవంబర్ 8, 9 తేదీలలో దర్శి లో జరిగే జిల్లా 13 వ మహాసభలకు జిల్లాలోని కార్మిక వర్గ నాయకులందరూ హాజరవుతారని తెలిపారు. 8వ తేదీ ఉదయం దర్శి లో జరిగే ప్రదర్శన, బహిరంగ సభకు మండలంలోని ఆశాలు, అంగనవాడీలు, గ్రామపంచాయతీ వర్కర్లు, స్వచ్ఛభారత్ కార్మికులు, ఆటో ముఠా తదితర రంగాల్లో పనిచేసే కార్మిక కర్షక కష్టజీవులంతా తరలిరావాలని వారి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సిటియు మండల ఉపాధ్యక్షులు పులుకూరి లుకయ్య, నాయకులు దాసు, దాసు, ఓర్పు, మర్యా రాణి, మేరీ, ఆరవరాణి, తదితరులు పాల్గొన్నారు.

# మనదేశంలో తయారైన వస్తువులను ప్రోత్సహిద్దాం-బీజేపీ







**జనసముద్రం న్యూస్,అక్టోబర్, తేది 3**

అల్లూరిజిల్లా రంపచోడవరం విఆర్ పురం మండలంలో ప్రతి ఇంట స్వదేశీ - ఇంటింటా స్వదేశీ కార్యక్రమాన్ని ముత్యాల రాంబాబు ఆధ్వర్యంలో విఆర్ పురం మండలంలో ప్రతి ఇంటింటికి మన భారతదేశంలో తయారైన వస్తువులనుప్రోత్సహిద్దాం అనిప్రజలకి అవగాహన వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కుంజా సత్యనారాయణమ్మ జిల్లా సీనియర్ నాయకురాలు పాల్గొన్నారు.

ఆపరేషన్ సింధుర్ భారత్ సైన్యం సరిహద్దులను దాటి స్వదేశీ పరిజ్ఞానంతో దేశాన్ని కాపాడటమే కాకుండా శత్రువులను కోలుకో లేని విధంగా దెబ్బతీసింది. ఇప్పుడు సరిహద్దుల్లో లోపల మనమందరం కలిసి స్వదేశీ మంత్రంతో భారత ఆర్థిక వ్యవస్థని ప్రతిష్టపరిచి దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిర్మాణం చేయడం.ప్రజలు స్వదేశీ వస్తువులు వినియోగాన్ని ప్రోత్సహించి “ఓకల్ ఫర్ లోకల్” నినాదంతో ముందుకు సాగాలని భారతీయ జనతా పార్టీ నాయకులు పిలుపునిచ్చారు ‘మనమందరిదీ ఒకటే మంత్రం ఓకల్ ఫర్ లోకల్. ఒకటే మార్గం ఆత్మ నిర్భర భారత్. ఒకటే లక్ష్యం వికసిత భారత్’ ఈ భావనతో మనం గౌరవంగా ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు. మండల సెక్రెటరీ ఉయిక రత్తయ్య, డివిజన్ మోర్చా గిరిజన నాయకులు సొంది నాగేశ్వరావు, బొర్ర కామేశ్వరి జిల్లా కార్యదర్శి,కడుపు వెంకటరమణ సీనియర్ నాయకులు, యువ మోర్చా ఉయిక శంకరయ్య, ముంజపు సంతోష్, ఉయిక పండు,ముత్యాల తేజ తదితరులు పాల్గొన్నారు

## దొరిచెరువు నందు జలహారతి ఇచ్చిన మాతంగి మహా పీట పండితులు నందగిరి స్వామి



**లక్కీరెడ్డి పల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 3**

వెలిగల్లు ప్రాజెక్టు నుండి కెనాల్ ద్వారా దొరి చెరువుకు నీరు వస్తున్న సందర్భంగా జల హారతి ఇస్తున్న, మాతంగి మహాపీఠ పండితులు నందగిరి స్వామి, లక్కిరెడ్డిపల్లి మాజీ జెడ్పిటిసి గొర్ల మోహన్ రెడ్డి మాతంగి నందగిరి స్వామి మాట్లాడుతూ దొరి చెరువు నిండితే రైతులందరూ నార్మల్ పోసి వంటలు పండించుకుంటారని వెలుగుల నుంచి నీటిని మళ్లించడానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నాడు ఈ కార్యక్రమంలో సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, రైతులు చంద్రమోహన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వెంకటేశు, సిద్దిగాళ్ళ రమణయ్య, బాబు, చంటి, తదితరులు పాల్గొన్నారు

## తుఫాను వల్ల నష్టపోయిన బాధితులను ఆదుకోవాలి.



**పుల్లల చెరువు,నవంబర్ 4 జనసముద్రం న్యూస్ .**

ఇటీవల మొందా తుఫాను వల్ల నష్టపోయిన చెంచులకు ఆదుకోవాలని చెంచుకమ్యూనిటీ అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ.అంకారావు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి కి సోమవారం వినతి పత్రం అందజేశారు.ప్రకాశం,పల్నాడు,నంద్యాల జిల్లాల్లో మొందా తుఫాను కారణంగా చెంచుగూడెం లలో నివసిస్తున్న నిరుపేద చెంచు కుటుంబాలకు చెందిన పంట పొలాలు,ఇళ్లు నీట మునిగి నష్టం జరిగిందని అంకారావు అన్నారు.ఆ పొలాలను పరిశీలించి ప్రభుత్వం ద్వారా మా గిరిజన గూడెంలలో నివసిస్తున్న చెంచు కుటుంబాలను ఆదుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఈ విషయంపై పివి కె.వెంకట శివప్రసాద్ సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## గుడివాడలో కార్తిక సోమవారం శోభ.... శైవ పోటెత్తిన భక్తులు



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి నవంబర్ .03.**

గుడివాడలో కార్తీక సోమవారం శోభ నెలకుంది. పట్టణంలోని శైవ క్షేత్రాలకు తెల్లవారుజామునుండే భక్తులు పోటెత్తారు. ప్రసిద్ధిగాంచిన శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం, శ్రీ గౌరీ శంకర స్వామి దేవాలయాల్లో స్వామివారిని దర్శించుకునేందుకు వేలాదిగా భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. ఆలయాల ప్రాంగణాల్లో మహిళలు భక్తిశ్రద్ధలతో కార్తీక దీప పూజలు నిర్వహించారు. స్వామివారికి వేద పండితులు విశేష అభిషేక పూజలు చేశారు. ఆలయాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని విధాలుగా చర్యలు తీసుకున్నామని దేవాదాయ శాఖ అధికారి కందుల గోపాలరావు తెలిపారు. ఈనెల 5వ తేదీ కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు, జ్వాలాతోరణ పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు.

## అయ్యప్ప స్వాముల 41 రోజుల అన్నదానం కొరకు 10 ప్యాకెట్ల బియ్యాన్ని వితరణ చేసిన వసంత కృష్ణమోహన్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 3**

లక్కిరెడ్డిపల్లె మండలం నామాలగుట్ట దగ్గర అయ్యప్ప స్వాములకు ఈ 41 రోజులు అన్నదాన కార్యక్రమం కొరకు 10ప్యాకెట్ల బియ్యం వసంత కృష్ణమోహన్ రెడ్డి దప్పే పల్లెకు చెందిన వసంత కార్తీక్ కుమార్ రెడ్డి 10116మిగతాఖర్చులకు సోడి వెంకటేశ్వర్లు, గంగరాజు స్వాముల ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగినది ,

ఈ కార్యక్రమంలో దొబ్బేపల్లి మురళీమోహన్ రెడ్డి , రెడ్డి అప్ప రెడ్డి పాల్గొనడం జరిగినది

## శ్రీ వారి సేవ లో సినీ నటుడు సుధీర్.




**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా నవంబర్ 3 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి సినీ నటుడు సుధీర్ సోమవారం ఉదయం విచ్చేశారు వారికి ఆలయ అధికారులు పండితులు తూర్పు వైపు గాలి గోపురం వద్ద ఆలయం అధికారులు స్వాగతం పలికారు.అనంతరం స్వామివారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖా మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు ,స్వామివారి ప్రసాదాలను, శేష వస్త్రాన్ని సమర్పించారు.

## దివ్యాంగ కోటా నియామకం ఉద్యోగులకు పదోన్నతి కల్పించకపోతే మూల్యం చెల్లించక తప్పదు రాష్ట్ర అధ్యక్షులు పి .సుబ్రహ్మణ్యం

**కడప జనసముద్రం న్యూస్ నవంబర్ 03**

కడప జిల్లా కడప జోన్ ఏ పీ ఎస్ ఆర్టీసీ పదోన్నతుల కార్యక్రమం జోరందుకుంటున్న తరుణంలో దివ్యంగ కోటాలో నియామకం పొందిన ఏ పీ ఎస్ ఆర్టీసీ నందు దివ్యాంగుల కోట పదోన్నతి దివ్యాంగ కోటాలో నియామకం పొందిన ఉద్యోగులకు పదోన్నతి కల్పించకపోతే మూల్యం చెల్లించక తప్పదు అని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ దివ్యాంగ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి సుబ్రహ్మణ్యం ఏ.పీ.ఎస్.ఆర్టీసీ రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల అయిన వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్. ద్వారకా తిరుమలరావు వారికి, రాష్ట్ర కార్యాలయం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అడ్మిన్ వారికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారికి , రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి వారికి ,ప్రత్యేక వినతి పత్రాల ద్వారా న్యాయం జరిగే వరకూ అలుపెరగని



పోరాటం తప్పదని వినతుల పోరాటంతో పదోన్నతులలో నిర్లక్ష్యం వహిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ దివ్యాంగ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి సుబ్రహ్మణ్యం పత్రికారంగానికి ఓ ప్రత్యేక ప్రకటనలో తెలిపారు.

## వైకుంఠధామాన్ని ఆక్రమించిన ముక్కు ధవలేశ్వర్రావు ఇబ్బంది పడుతున్న తాటియాకుల గూడెం గ్రామస్తులు







**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంతాటియాకుల గూడెం గ్రామంలో ఉన్నటువంటి వైకుంఠ దామం ఆంధ్ర తెలంగాణ సరిహద్దు బార్డర్ లో ఉండడంతో వైకుంఠధామం దారే కాకుండా వ్యవసాయ భూములు కూడా మరియు ఆంధ్ర తెలంగాణ సరిహద్దు దారి కావడంతో అక్కడ గ్రామస్తులు వైకుంఠధామానికి వెళ్లేటప్పుడు కొంతమంది ఆక్రమించిన భూములు లో చాలామంది దళారులు వ్యవసాయం చేసుకుంటూ ఇష్ట అనుసారంగా ఫెన్సింగ్ వేసి దారి మార్గాన్ని కబ్జా చేయడమే కాకుండాగ్రామస్తులు ఇబ్బంది పెట్టడం జరుగుతుంది కావున గ్రామస్తులు అందరూ కూడా విన్నపం ఏంటంటే సర్వే చేసి స్మశాన వాటిక దారి సక్రమంగా ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ని ఉంచాలని కోరుతున్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలి -శ్రీశైలం ధర్మకర్తల మండలి చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, నవంబర్ 3:**

ఒంటిమిట్ట మండల బిజెపి విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం సోమవారం మండల అధ్యక్షులు భాను ప్రకాష్ రాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల మండల చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు విచ్చేసి మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి కేడర్ మొత్తం సమయత్వం కావాలని వారి సందర్భంగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు అలాగే స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని ప్రతి ఒక్కరు కూడా స్వదేశీ వస్తువులు వినియోగించుకోవాలని మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు పిలుపుమేరకు ఇంటింటికి కరపత్రము మరియు స్టిక్కర్ అతికించి ప్రజలను జాగృతం చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు గత 11 సంవత్సరాలుగా



కేంద్రంలో నరేంద్ర మోడీ గారు స్వచ్ఛమైన నీతివంతమైన పాలన సాగిస్తూ ప్రపంచ దేశాల్లో నాలుగో ఆర్థిక శక్తిగా భారత ఎదిగే విధంగా పనిచేస్తారని వారికి మద్దతుగా వికసిత్ భారత్ లక్ష్యంగా అందరూ పనిచేయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట చెరువు అధ్యక్షులు



గంగిరెడ్డి మాజీ మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు మండల ప్రధాన కార్యదర్శి జగదీష్ ఇతర మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా స్థానిక యువకులు పార్టీలో చేరడం జరిగింది

## దేవాలయ అధికారులను అభినందించిన జిల్లా కలెక్టర్.



**జనసముద్రం న్యూస్ నవంబర్ 3**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామివారిఆలయంలో సంప్రదాయేతర ఇంధన వనరులను సమర్థవంతంగా వినియోగిస్తున్న దేవాలయ అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అభినందించారు. ద్వారకాతిరుమలలోని గోశాలను, బయో గ్యాస్ (గోబర్ గ్యాస్) ప్లాంట్ వినియోగాన్ని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ద్వారకాతిరుమలలో శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో గోవర్ధన ప్రాజెక్ట్ లో భాగంగా 1 టిపిడి (టన్ పర్ డే ) సామర్థ్యం కలిగిన బయో గ్యాస్ ప్లాంట్ ను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.

దేవాలయంలోని గోశాలలోని ఆవు పేడ ,, అన్న ప్రసాదం కేంద్రం నుండి వచ్చే వ్యర్థాల ద్వారా బయో గ్యాస్ ఉత్పత్తి అవుతుందన్నారు.

దేవాలయంలో పర్యావరణ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ అభినందించారు.

ఈ సందర్భంగా దేవాలయ డీఈ సూర్యనారాయణ మాట్లాడుతూ తమ ఆలయంలో బయో గ్యాస్ 4 టిపిడి సామర్థ్యానికి సరిపడా ముడి సరుకు అందుబాటులో ఉంటుందని, కావున తమ ఆలయానికి 4 టిపిడి సామర్థ్యం కలిగిన బయో గ్యాస్ ప్లాంట్ మంజూరుకు సిఫారసు చేయవలసిందిగా కలెక్టర్ ను కోరారు. ఈ విషయంపై వెంటనే ప్రతిపాదనలు సమర్పిస్తే, ప్రభుత్వానికి పంపించి మంజూరయ్యేలా చూస్తానని కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు. ఆలయ అధికారులు , ఎమ్మార్వో సుబ్బారావు , పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పంజా విసురుతున్న ఫారెస్ట్ అధికారులు

**- అక్రమ కలప, ఫార్మిట్ లేని ఫర్నిచర్స్ తయారీదారుల గుండెల్లో గుభులు అటవీ అధికారులు**
**- విస్తృత స్థాయిలో సోదాలు, మారాలి అనుకుంటే బైండవర్ లేదంటే ఖరాగారం లోకి**
**- విధి నిర్వహణలో లోటుపాట్లు చేస్తే అటవీ అధికారులను సైతం సస్పెండ్ చేస్తున్నారు**

**ఖానాపూర్ నియోజకవర్గం**
**జనసముద్రం న్యూస్ నవంబర్ 03**

ఖానాపూర్నియోజకవర్గంలోనికవ్వాల్అభయారణ్యం లో జన్నారం డివిజన్ పరిధిలో కలప స్మగ్లర్ల పాలిట అటవీ శాఖ అధికారులు కంటిలో కునుకు లేకుండా చేస్తున్నారు. చిన్న పెద్ద మధ్య అని తేడాలేకుండా విస్తృతంగా సోదాలు చేస్తున్నారు.

గత కొన్ని రోజులుగా అడవిలో నరికిన చెట్ల వద్దనుండి డాగ్ స్కాడ్ ద్వారా వారికి అందిన ముఖ్య సమాచారం ద్వారా విస్తృత స్థాయిలో సోదాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం రోజున జన్నారం మండలం రోటి గూడ ప్రాంతంలో సుమారు 23 వేల విలువగల ఫర్నిచర్ ని పట్టుకున్నారు.

అటవీ సంపదను రక్షించడానికి అటవీ శాఖ అధికారులువిస్తృతస్థాయిలోతనిఖీలు చేపడుతున్నారు. అక్రమ కలప రవాణా, అక్రమ ఇసుక రవాణా వంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి, చెట్ల నరికివేతను అడ్డుకోవడానికి అధికారులు నిఘా పెంచారు. దీనిలో భాగంగా, చెక్పోస్టులు ఏర్పాటు చేయడం, అటవీ సంపదను తరలించే స్మగ్లర్లను పట్టుకోవడం వంటి చర్యలు తీసుకుంటున్నారు.

ఈ తనిఖీలు అటవీ శాఖ అధికారుల పరిపాలనలోని అవకతవకలను కూడా లక్ష్యంగా చేసుకుని నిర్వహిస్తున్నారు

అటవీ సంపద రక్షణ: చెట్లు నరకడం, కలపను అక్రమంగారవాణా చేయడం వంటి కార్యకలాపాలను అరికట్టడానికి అధికారులు గట్టి చర్యలు తీసుకుంటున్నారు.

**నిఘా పెంపు:** అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి చెకోపోస్టులు ఏర్పాటు చేసి నిఘా పెంచారు.

**అవినీతి నిరోధం**: అటవీ శాఖలో జరుగుతున్న అవినీతి



కార్యకలాపాలపై కూడా అధికారులు నిఘా పెంచారు.

**అధికారులపై చర్యలు:** అక్రమ కార్యకలాపాలకు పాల్పడే అటవీ శాఖ సిబ్బందిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

**నియమ నిబంధనల అమలు:** అటవీ సంరక్షణ చట్టాలను పటిష్టంగా అమలు చేయడమే ఈ విస్తృత తనిఖీల ముఖ్య ఉద్దేశ్యం

అటవీ శాఖ అధికారులు అంటున్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# నామాలగుట్ట అయ్యప్ప స్వామి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న మిన్నం రెడ్డి మౌర్యా రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి ,జనసముద్రం న్యూస్, నవంబర్ 3**

లక్కిరెడ్డిపల్లి మండలం లిచౌటపల్లి పంచాయతీ గొల్లపల్లెకు చెందిన గురుస్వామి సోడి వెంకటేశ్వర్లు, చెల్లు గంగరాజు, టీచర్ రామచంద్ర ఆధ్వర్యంలో జరిగిన నామాలగుట్ట అయ్యప్ప స్వామి ఊరేగింపు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు మిన్న%శీ% రెడ్డి మౌర్య రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమం గొల్లపల్లి నుండి గద్దగుండ్ల రాచపల్లి మీదుగా నామాల గుట్ట మీద వెలసిన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వరకు అయ్యప్ప స్వామి ఊరేగింపు జరిగింది. గురుస్వామి సోడి వెంకటేశ్వర్లు, గంగరాజు ఆహ్వానం మేరకు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు మిన్నంరెడ్డి మౌర్యారెడ్డి పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఊరేగింపు కార్యక్రమాన్ని





ప్రారంభించి,అయ్యప్ప స్వామి పల్లకి మోసి స్వామి వారి మీద ఉన్న భక్తి భావాన్ని చాటుకోవడం జరిగింది ఈ ఊరేగింపు కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యనమల మదనమోహన్ హాస్పిటల్ కమిటీ చైర్మన్ వెంకటరామరాజు , కావలి ఆంజనేయులు, బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, టీచర్ రామచంద్ర, టిడిపి మహిళా నాయకురాలు రమ్య రాయల్, పూజా, గురుస్వాములు వెంకటరమణ, పసుపులేటి రమణ, అయ్యప్ప స్వాములు,స్వామి వారి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# పాఠశాల తనిఖీ.

**పుల్లల చెరువు,నవంబర్ 4 జన సముద్రం న్యూస్.**

మండలంలోని ఆర్.ఉమ్మడివరం గ్రామంలోగల మండల ప్రాథమిక,ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖాధికారి షేక్.మహమ్మద్ ఖాసీం సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల లోని రికార్డులను పరిశీలించారు. విద్యార్థినీ,విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.
ఎంఈవో మహమ్మద్ ఖాసీం మాట్లాడుతూ,మెగా డీఎస్సీ 2025 ద్వారా వచ్చిన నూతన ఉపాధ్యాయులు ఉత్సాహం తో విద్యార్థులకు బోధించాలని,చదవడం,వ్రాయడం ప్రతి విద్యార్థికి వచ్చే విధంగా ఆంగ్లము,గణితము ను విద్యార్థులకు ఆసక్తి కలిగే విధంగా బోధన చేయాలన్నారు. పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని



అందరూ భుజించే విధంగా చర్యలు తీసుకుంటున్న ప్రధానోపాధ్యాయురాలు ఎం. సునీతను ఆయన అభినందించారు.అందరు ఉపాధ్యాయులు సమిష్టి కృషితో పనిచేసి ప్రభుత్వ పథకాలు ప్రతి విద్యార్థికి అందేలా చూడాలన్నారు.మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో రాజీ పడవద్దని ఆయన అన్నారు.

# నాబార్డ్ సేవలను ఉపయోగించుకొని రైతుల జీవనోపాధిని మెరుగుపరుచుకోవాలి

## వై నాగేశ్వరరావు యాదవ్ డీసీఎంఎస్ చైర్మన్ మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు.

**జనసముద్రం న్యూస్ నవంబర్ 04 ( డోన్)**

ప్యాపిలి మండలంలో సొసైటీ ఫర్ రూరల్ అండ్ ఎకో డెవలప్మెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు దామోదర్ రెడ్డి మరియు ప్యాపిలి సింగిల్ విండో సొసైటీ సీఈఓ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోజున అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ప్యాపిలి సింగల్ విండో సొసైటీ డైరెక్టర్ రవీంద్ర పిఆర్ పల్లె నాయకులు ఎంపిటిసి నెంబరు శ్రీరాములు ఎక్స్ సర్పంచ్ నాగేశ్వరావు రామాంజనేయులు పల్లె జయరామిరెడ్డి అల్లె శ్రీరామ్ రెడ్డి,ప్యాపిలి మండల నాయకులు గొల్ల రామ్మోహన్ జక్కసానిగుంట్ల మహేష్ పోదొడ్డి పుల్లారెడ్డి రాంపురం నాగేశ్వరరావు జక్కసానిగుంట్ల ఆదిరెడ్డి జానకి రాము నాగేంద్ర రాంపురం రమేష్ గుడిపాడు శంకర్ పి ఆర్ పల్లె గ్రామ ప్రజలు నాయకులు, రైతులు మరియు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వై.నాగేశ్వరావు యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మరియు ఎన్డీఏ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశీస్సులతో నాబార్డు సేవల ద్వారా కేంద్ర ప్రభుత్వం రైతులకు ఆర్థిక సాక్షరత ద్వారా భారత ప్రభుత్వం వారి సాంఘిక భద్రత పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించుట కొరకు స్వచ్ఛంద సేవా సంస్థలకు ఈ బాధ్యత అప్పజెప్పడం





జరిగింది. స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా ప్రధానమంత్రి జన్ ధన్ యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, సుకన్య సమృద్ధి పథకము, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన మరియు అటల్పెన్షన్యోజన పథకాలను వినియోగించుకుని రైతులు ప్రకృతి వైపరీత్యాల వలన తెగుళ్ల మరియు ఇతర వ్యాధుల వలన నమోదు కాబడిన పంటలకు ఫసల్ బీమాయో సౌకర్యం ద్వారా నష్టపోయిన రైతులకు ఆర్థిక చేయూత కల్పిస్తారు అలాగే నూతన వ్యవసాయ పద్ధతులు ప్రోత్సాహం ద్వారా వారి ఆదాయ స్థిరీకరణకు పంట నష్టం జరిగినప్పుడు విస్తృత ప్రయోజనాల పంట బీమా పథకాన్ని అమలు చేయుటకు ఉపయోగపడుతుంది. ఆర్థిక మరియు అక్షర సాంకేతిక అక్షరాస్యత కార్యక్రమంలో నాబార్డ్ వారి ద్వారా రైతులకు వ్యవసాయ రుణాలు, క్రాఫ్ట్ లోన్లు, అకౌంట్ హోల్డర్స్ కి సంవత్సరానికి 330 రూపాయలు కడితే నాలుగు లక్షల ఇన్సూరెన్స్ అందించడం జరుగుతుంది. అలాగే పశువులకు 300 ఇన్సూరెన్స్ కడితే, మూడు సంవత్సరాలలో పశువులకు ఏదైనా హాని జరిగి చనిపోతే ఒక పశువుకు 15000/- చెల్లించడం జరుగుతుంది. ఊరి ప్రజలు ఒక స్థలాన్ని కేటాయిస్తే వారి పశువులకు, రైతులు పంటలు అమ్ముకోవడానికి నాబార్డ్ సంస్థ వారు ఒక షెడ్డు ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్క రైతు ఈ సేవలను వినియోగించుకొనివారిజీవనోపాధినిమెరుగుపరచు కుంటారని తెలియజేశారు.
అనంతరం కొన్ని కారణాలవల్ల ఇంకా పెన్షన్ తీసుకుని వారికి ఎన్టీఆర్ భరోసా ఫించను పంపిణీ చేశారు.

# దేశ గౌరవాన్ని నిలబెట్టిన మన భారత మహిళా క్రికెట్ జట్టుకు హృదయపూర్వక అభినందనలు.తెలిపిన గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి

**గన్నవరం నియోజకవర్గంలో ఇంచార్జ్**
**జన సముద్రం ప్రతినిధి సురేష్**

ఐసీసీ మహిళల వరల్డ్ కప్ 2025లో భారత మహిళా క్రికెట్ జట్టు సాధించిన చారిత్ర క విజయానికి హృదయపూర్వక అభినందనలు తెలిపిన గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి తెలిపారు.
ఆమె మాట్లాడుతూ దక్షిణాఫ్రికాతో జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్లో విజయం సాధించి, అత్యంత ప్రతిష్ఠాత్మక టైటిల్ను కైవసం చేసుకున్న భారత జట్టు అచంచలమైన ధైర్యం, పట్టుదల, సంకల్పబలం ప్రదర్శించిందని ఆమే ప్రశంసించారు. టీమిండియా కెప్టెన్ హర్మన్ప్రీత్ కౌర్ అద్భుత నాయకత్వాన్ని, మొత్తం జట్టు చూపిన సమిష్టి కృషి, అత్యుత్తమ ప్రదర్శనను దశాబ్దాల కల సాకారమైందని, ఈ చారిత్రక విజయానికి దేశమంతా గర్విస్తోందని అన్నారు.
క్రీడాకారిణులు ప్రదర్శించిన క్రీడాస్ఫూర్తి, పోరాటస్ఫూర్తి దేశంలోని యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని భవిష్యత్తులోనూ ఇదే ఉత్సాహం, ఐక్యత, ఆత్మవిశ్వాసంతో భారత జట్టు మరిన్ని విజయాలను సొంతం చేసుకుని, ప్రపంచ క్రీడా రంగంలో కొత్త శిఖరాలను అధిరోహిస్తు ముందుకు వెళుతుందని అన్నారు. మా మూడవ కుమార్తె డా ధనలక్ష్మి కి క్రీడలు అంటే మహాఇష్టం ముసునూరు గురుకుల పాఠశాల నుండి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్నాది రాణించింది. ఆసమయంలో నా కుమార్తెకు మెడిషన్ చదవటం ఇష్టం లేకపోయినా బలవంతంగా వాళ్ళ నాన్న వత్తిడికి వైద్య వృత్తిలో చేరింది అందులోనూ రాణించింది.మాస్టర్ డిగ్రీ పొంది హైదరాబాద్ లోని ఈ ఎస్ ఐ హాస్పటిల్ లో జాబు చేస్తుంది అయిన నేటికి హైదరాబాద్ లో మెరదాన్ రన్నింగ్ లో పాల్గొంటుంది. అలాగే నా కుమారుడు డా "అన్నవరపు చంద్ర శేకరరావు ఐఐటి యూనివర్సిటీ లోప్రోపిసర్ జాబ్ చేస్తూనే జాతీయ,మరియు ఇంటర్నేషనల్ బ్యాట్మెంట్ పోటీలకు వెళుతూ ఉంటాడు.ఈ రోజు మహిళా క్రికెట్ చూసిన తర్వాత వారినే నా పిల్లలుగా చూసుకున్నాను అని ఆమే అన్నారు

# నూతన రామాలయం ప్రారంభోత్సవ వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి





**రామాపురం జనసంద్రం న్యూస్ నవంబర్ 3**

రామాపురం మండలం, రాచపల్లె గ్రామం, బాలిరెడ్డిగారిపల్లెలో గ్రామస్థుల ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించిన రామాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన రాయచోటి నియోజకవర్గం టిడిపి యువ నాయకులు డాక్టర్ మండిపల్లీ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి .
ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి దుశ్యాలవతో సత్కరించారు...
ఈ కార్యక్రమంలో రామాపురం మండల గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# హర హర మహాదేవ. శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి క్షేత్రం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**నవంబర్ 3 ద్వారకా తిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామివారి ఉపాలయమైన క్షేత్రపాలకుని గా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబమల్లేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక మాసం పురస్కరించుకుని రెండవ కార్తీక సోమవారం కావటంతో స్వామి వారి దర్శనానికి వేకువజాము నుంచి భక్తులు, శివ భక్తులు బారులు తీరారు .
తెల్లవారుజామునే దేవస్థానం సిబ్బంది ఆలయాన్ని పరిసరాలను సుగంధ భరిత పుష్పమాలికలు ,మామిడితోరణాలు,అరటిబోదెలతోశోభాయమానం గా తీర్చిదిద్దారు. అర్చకులు గర్భాలయంలో కొలువైన స్వామివారికి ప్రత్యేక పూజలు, పంచామృతాల తో అభిషేకాలు చేశారు. మహిళా భక్తులు ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించారు.హరిహర మహాదేవ అంటూ వందలాది మంది భక్తులు శివ నామస్మరణ చేస్తు స్వామివారిని దర్శించుకున్నారు. సోమవారం రాత్రి దేవస్థానం అధికారులు,ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో నిర్వహించిన నంది వాహనంపై శివపార్వతుల గ్రామోత్సవ క్రతువు వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా శివపార్వతుల ఉత్సవమూర్తులకు ప్రత్యేకఅలంకరణగావించిఊరేగింపు నిర్వహించారు. మంగళవాయిద్యాల నడుమ గ్రామోత్సవాన్ని కన్నుల పండువగా జరిగింది.
రేపు అనగా బుధవారం నాడు కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు, జ్వాలాతోరణ పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ సూపర్నెంట్ కే వి డి ప్రసాదు తెలిపారు.

# బసాపురంలో రెండోరోజు కొనసాగిన జాతీయ సేవా పథకం

**కుందుర్పి, నవంబర్, 3, జనసముద్రం న్యూస్:**

మండల పరిధిలోని బసాపురం గ్రామంలో కుందుర్పిలో ఋషి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం మండల ప్రజా పరిషత్ పాఠశాలలో జారింది. ఈ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు ఆదివారం కొనసాగినది. ఈ కార్యక్రమం వారం రోజులపాటు కొనసాగుతుందని ఎన్, ఎస్, ఎస్, పి ఓ, పేర్కొంటున్నారు. గ్రామంలో గుంతలలో నిల్వ ఉన్న నీరు పైన ఎన్ఎస్ఎస్ వాలంటరీ పౌడర్ చల్లినారు.
ఈ సందర్భంగా జాతీయ సేవా పథకం ఈవో మణికంఠ మాట్లాడుతూ.
గ్రామంలో గుంతలో నిల్వ ఉన్నచోట దోమలు వ్యాప్తి చెంది రోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. గ్రామాలను పరిసర ప్రాంతాలను, పరిశుభ్రంగా ఉంచుకోవాలని



సూచించారు, ఇలా చేయడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, వాలింటరు విద్యార్థులు, ఆపాఠశాల, ఉపాధ్యాయులు, ఆ అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# వరికెపూడిశెల ప్రాజెక్టు పనులు వెంటనే ప్రారంభించాలని దుర్గి తహసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన జలసాధన సమితి సభ్యులు, వివిధ పార్టీల నాయకులు

**జనసముద్రంన్యూస్, దుర్గి, నవంబర్ 3**

పల్నాడు ప్రజల జీవనాడి అయిన వరికపుడిసెల ప్రాజెక్టు పనులు వెంటనే ప్రారంభించవలసిందిగా కోరుతూ 3.11.2025 అనగా సోమవారం దుర్గి తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరికపుడిసెల జలసాధన సమితి సభ్యులు, వివిధ పార్టీల నాయకులు మరియు ప్రజా సంఘాల నాయకుల పాల్గొనడం జరిగింది.
వారిలో...కుర్రిపునారెడ్డి(మిల్లు),బత్తుల వీరయ్య యాదవ్(మాజీ సర్పంచి), పోలేపల్లి అబ్రహాం లింకన్(ఎంసిపిఐ స్టేట్ కమిటీ మెంబర్), కాలా శివయ్య(సిపిఐదుర్గి మండల సెక్రెటరీ), తూము శ్రీనివాస్ ముదిరాజ్(కాంగ్రెస్ పార్టీ ఏపీసీసి మెంబర్), గురజాల అప్పారావు, ఎస్వీజేపిపిఎస్ అధ్యక్షులు, చిట్టిప్రోలు అమరేశ్వరరావు(సీపిఐ), కాటినేటి కొండలు, బత్తుల శ్రీను, బత్తుల బాలవీరయ్య(సీపిఐ),వేముల గరటారావు(సిపిఐ), చల్లా మణికుమార్(సిపిఐ), వి.గణేష్(సీపిఐ), బి.శాంతి ప్రసాద్, పల్నాడు శ్రీను ఉన్నారు.
వరికపుడిసెల జల సాధన సమితి సభ్యులు కుర్రి పున్నారెడ్డి మాట్లాడుతూ...
"వరికపుడిసెల ప్రాజెక్టు కింద మొత్తం 1,29,500 ఎకరాలు నీరు అందుతుంది. అందులో ఫేజ్-1 కింద 24,900 ఎకరాలకు మాత్రమే నీరు అందించే విధంగా ప్లాన్ చేశారు. కూటమి ప్రభుత్వం 31 అక్టోబర్ 2025న జీవో నెంబర్ 583 విడుదల చేయడం జరిగింది. ఈ జీవో ప్రధానంగా రెండు అంశాల మీద ఇవ్వడం జరిగింది.-
అందులో మొదటి అంశం 24,900 ఎకరాలకు బదులుగా 84,500 ఎకరాలకు వరికపుడిసెల ప్రాజెక్టు ద్వారా నీళ్లు ఇచ్చే విధంగా మార్పు చేయడం జరిగింది.
రెండవ అంశం వరికపుడిసెల ప్రాజెక్టుకు అవసరమైన పర్యావరణ అనుమతుల రీత్యా సర్వే చేసేందుకు టెండరు పిలవడం.
కూటమి ప్రభుత్వం చేసినటువంటి ఈ మార్పులను వరికపూడిసెల జల సాధన సమితి స్వాగతిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.
కనీసం ఒక 100 కోట్ల రూపాయలు నిధులైనా విడుదలచేసిత్వరగాపనులు ప్రారంభించవలసిందిగా





కోరుతున్నామని వారు తెలియజేశారు.

# కుందుర్పమ్మ దేవత మూర్తికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు



**కుందుర్పి, నవంబర్ 3 జనసముద్రం న్యూస్ :**

మండల కేంద్రంలో ఆదివారం కుందుర్పి గ్రామ దేవత అయిన కుందుర్పమ్మ దేవాలయంలో అమ్మవారికి కార్తీక మాసం సందర్భంగాప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలత అమ్మవారికి ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించినారు. పెనుకొండ వాస్తవ్యులు చలపాది , కళ్యాణ చక్రవర్తి , వారి కుటుంబ సభ్యులు, గ్రామ వాసులు ,బంధుమిత్రులు ఆధ్వర్యంలో అర్చకులు మంత్రోచ్చారణ నడుమ విశేష పూజ కార్యక్రమంలు చేపట్టారు. గ్రామ దేవతకు కుంకమార్చన, పుష్ప అలంకరణ, ఆకు పూజ, మహామంగళ హరతి, కార్యక్రమాలు చేపట్టారు. అంతకుముందు అమ్మవారికి వివిధ రకాల పూలమాలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను నిర్వాహకులు అందజేశారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# శ్రీ స్వామి వివేకానంద ట్రస్ట్ ఫౌండర్ మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో ఆధార్ కార్డు లేని వారికి స్పెషల్ డ్రైవ్ నిర్వహణ




**జనసముద్రంన్యూస్, మాచర్ల , నవంబర్ 3:**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని శ్రీ రామకృష్ణ సేవాసమితి మాచర్ల వారి ఆధ్వర్యములో, ఇప్పటి వరకు ఆధార్ కార్డు లేని వారికి స్పెషల్ డ్రైవ్ క్రింద స్వామివివేకానంద సేవాశ్రమం ప్రక్కనే గల చెంచుకాలనీ, మాచర్ల నందు కార్యక్రమాలను నిర్వహించినట్లు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్, ఫౌండర్ & చైర్మన్, మెట్టుగోవింద రెడ్డి తెలిపారు.
ముఖ్యముగా మాచర్ల పట్టణంలో చాలా మందికి ముఖ్యముగా విద్యార్థినీ, విద్యార్థులుకు ఆధార్ కార్డులు లేకపోవటం వలన పాఠశాలలో పిల్లలను చేర్పించాలంటే ఇబ్బందికరంగా ఉన్నది. ఈ పరిస్థితి మాచర్ల పట్టణంలోని చాలా వార్డులలో ఉన్నది. ముఖ్యముగా మాచర్ల పట్టణంలోని శ్రీశైలం పోవు రోడ్డులో గల చెంచు కాలనీ నందు పిల్లలు మరియు పెద్దలు. ఆదిమవాసులు లాగా జీవిస్తూ ఆధార్ కార్డులు లేక స్కూళ్లకు వెళ్ళకుండా, తల్లిదండ్రులు పూర్తిగా పట్టించుకోకుండా దయనీయమైన జీవితం గడుపుతున్న విషయాన్ని గుర్తించిన స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్, ఫౌండర్ & చైర్మన్, మెట్టుగోవింద రెడ్డి వెంటనే స్పందించి మాచర్ల మండల తహశీల్దారు బి.కిరణ్ కుమార్ తో మాట్లాడి, ఆధార్ స్పెషల్ డ్రైవ్ కార్యాక్రమాన్ని నిర్వహించారు.
నిరక్షరాస్యులుగా ఉన్న పిల్లలను గుర్తించి, వారి జీవితాలలో వెలుగులు నింపేందుకు పూర్తిగా అక్షరాస్యులుగా చేసే ఉద్దేశ్యముగా, వారికి ఆధార్ కార్డులు తీసే బాధ్యతను మెట్టుగోవింద రెడ్డి చేయుట చాలా శుభతరుణం అని మాచర్ల పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమములో సేవా సమితి సభ్యులు విశ్రాంత హెడ్మాస్టర్ ముత్యాల పాపిరెడ్డి మరో విశ్రాంత హెడ్మాస్టర్ అందుగుల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.03)జనసముద్రం న్యూస్**
మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని అన్నపూర్ణ కాలనీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ,మంచినీటి సరఫరా మరియు సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తూ సోమవారం స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ కాలనీలో పర్యటించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా ఉండేలా,రోడ్ల నిర్మాణంవేగవంతంగాపూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. సంబంధిత అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పనులు ప్రారంభించేలా కృషి చేస్తాం అని అన్నారు.అలాగే మంచినీటి సరఫరా అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో నరసింహ గౌడ్,సంజయ్ నాయక్, ప్రేమ్ సాగర్,చంద్రశేఖర్,ప్రసాద్,రాజమల్లు,రాజలింగం, కాలనీ నాయకులు మరియు మహిళలు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో విద్యుత్ కోతలపై బీజేపి నాయకుల వినతి పత్రం అందజేత,




**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 03:**
భీమారం మండలంలోని మద్దికల్ గ్రామానికి, తరుచూ విద్యుత్ సరఫరా ఆపివేస్తున్నారని విద్యుత్ అధికారులకు కాల్ చేస్తే సరైన సమాధానం ఇవ్వటం లేదని. సబ్ స్టేషన్ ఫోన్ చేస్తే ఆ నెంబర్ కలవడం లేదని, భీమారం మండలం లోని మద్దికల్ గ్రామానికి విద్యుత్ సరఫరా ఎక్కువ నిలిపి వేస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ సమస్యని త్వరగా తీర్చాలని కోరుతూ భీమారం మండల, ప్రధానకార్యదర్శి. మాడెం శ్రీనివాస్ , ప్రజా పాలనలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపి భీమారంపార్టీ మండల అధ్యక్షులు, బోర్లకుంట శెంకర్, ఉపాధ్యక్షులు సెగ్గెం మల్లేష్ బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# చర్లపల్లి అభివృద్ధికి కృషి చేస్తున్న బండారి లక్ష్మారెడ్డి: నేమూరీ మహేష్ గౌడ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.03)జనసముద్రం న్యూస్**
ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చర్లపల్లి డివిజన్ పరిధిలోని పుకట్ నగర్‌లో సీసీ రోడ్ పనులను సోమవారం రోజున బిఆర్ఎస్ నాయకుడు నేమూరీ మహేష్ గౌడ్ పరిశీలించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్లపల్లి డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సీసీ రోడ్లు,డ్రైనేజీ,నీటి సరఫరా వంటి పనులు వేగంగా పూర్తవుతాయి అని తెలిపాడు.



ఈ కార్యక్రమంలో గాలమ్మ,యాదయ్య, బస్వయ్య,ఆనంద్ రాజు,గణేష్,నర్సింహా,రమేశ్,రాజు,బాల్ రాజు,కోటేశ్,రవి, అనిల్ కుమార్,రెడ్డి నాయక్,వినయ్,శేఖర్,రామ్,సురేష్,శ్రీనివాస్ నాయక్,లోకనాథ్,రాజశేఖర్,మధు,రఘు,హరీష్, నాగరాజు,కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి వెళ్ళి వీలైనన్ని ఎక్కువ సార్లు ఓట్లు అడగండి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 03**
జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ బీజేపీ ఎన్నికల ఇంచార్జీలు, సమన్వయకర్తలు, ప్రభారీలు, నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై దిశానిర్ధేశం చేసి, డివిజన్ లో మహా పాదయాత్ర నిర్వహించిన ఎంపీ ఈటల రాజేందర్.ఈ సమావేశంలో రహమత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్, ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, మాజీ ఎంపీ సీతారాం నాయక్, బంగారు శృతి, గడ్డం శ్రీను, తోకల శ్రీనివాస రెడ్డి, అందే బాబయ్య తదితరులు పాల్గొన్నారు. డివిజన్ లో 75 బూత్ లు, 14 శక్తి కేంద్రాలున్నాయి. ఈటల రాజేందర్ మాట్లాడుతూ : మరో ఐదు రోజులు మాత్రమే ప్రచారానికి మిగిలి ఉంది.ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలి. బై ఎలక్షన్ లో ఎక్కువ పని చేసిన పార్టీకి, ప్రత్యర్థుల వైఫల్యాలు ఎండగట్టిన వారికి అవకాశం ఇస్తారు. ప్రతి ఇంటికి వెళ్ళి వీలైనన్ని ఎక్కువ సార్లు ఓటు అడగండి.
సోషల్ మీడియాలో దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి. వాతావరణ కల్పన అన్నిటికంటే ముఖ్యం. పాజిటివ్ వాయిస్ స్ప్రెడ్ చేయండి. 5 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటాను.
మీ శ్రమ మీదనే మన బీజేపీ గెలుపు ఆధారపడి ఉంటుంది.

# చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలి.

**- రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరిలి**
**- నవంబర్ 20 నాటికి లక్ష్యం మేరకు చేప పిల్లల విడుదల పూర్తి చేయాలి వాకాటి శ్రీహరి**
**- మత్స్యశాఖ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన మంత్రి**






**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 03:**
మహబూబాబాద్, జిల్లా లో చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులకు సూచించారు.
రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో(స్థానిక సంస్థలు) తో కలిసి పాల్గొన్నారు.
చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి మాట్లాడుతూ....122 కోట్ల 22 లక్షల ఖర్చు చేసి 83 కోట్ల చేప పిల్లలను ,10 కోట్ల రొయ్య పిల్లలను 26 వేల 357 నీటి వనరులలోపంపిణీచేయాలనిప్రభుత్వంనిర్ణయించిందని మంత్రి తెలిపారు.
చేపలుపంపిణీకార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని, నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.
చేపల పంపిణీ కార్యక్రమం అమలులో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూర్తి చేయాలని, ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు.
టీ-మత్స్య యాప్ లో చేప పిల్లల వివరాలు సరఫరాదారుల వివరాలు రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.
ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు.
చేప పిల్లల కార్యక్రమం ఆలస్యం అవుతున్న కొద్దీ మత్స్యకారులు ఇబ్బందులకు గురవుతారని, ఆ అంశాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి సూచించారు.
చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి తెలిపారు.
జిల్లాలోని ప్రతి రిజర్వాయర్ కు నీటిపారుదల అధికారి, పంచాయతీ అధికారి, చెరువులకు ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారి, కుంటలకు పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని అన్నారు.
రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని అన్నారు.
గతంలో ఉన్న అభియోగాలను పూర్తిగా తొలగించేలాపారదర్శకంగాఈకార్యక్రమంజిల్లాలోని ర్వహించాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా ప్రోటోకాల్ ప్రకారంప్రజాప్రతినిధులనుఆహ్వానించాలనిఅన్నారు.
చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులకు అందించాలని, చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.
ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శివప్రసాద్,శ్రీనివాస్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# వోపా హుజురాబాద్ నియోజకవర్గం నూతన కార్యవర్గం ఎన్నిక.

**జనసముద్రం న్యూస్ నవంబర్,3 జమ్మికుంట (టౌన్) పతినిధి:**
తేది: 3-11-2025. నాడు వోపా హుజరాబాద్ నియోజకవర్గం 2026-2028 సంవత్సరం నూతన కార్యవర్గం ఎన్నిక సమావేశము జమ్మికుంట చాణిక్య డిగ్రీ పీజీ కళాశాలనందు జరిగినది. ఇందు లో జిల్లా వోపా ఎన్నికల అధికారిగా వేములవాడ మధుసూదనా చారి మరియు ముఖ్య అతిథులుగా జిల్లా వోపా అధ్యక్షులు గద్దె సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గాలి పెల్లి శంకరయ్య , గాలిపెల్లి బ్రహ్మాచారి,లింగన్నపేట సత్యం గారు హాజరైనారు. ఈ సమావేశంలో వోపా హుజురాబాద్ నియోజకవర్గం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడినది.
అధ్యక్షులుగా కట్ట నాగభూష ణాచారి , ప్రధాన కార్యదర్శి గా మునిగంటి సత్యనారాయణ, గౌరవ



అధ్యక్షులుగా డాక్టర్ విజయగిరి తులసి దాసు, ఉపాధ్యక్షులుగా, మామిడోజు సదానంద చారి, తాటికొండ భద్రాచారి, కార్యదర్శులుగా వడ్లూరు సత్యనారాయణ, పెద్దప్యాట ఇందు మూర్తి, ఆర్థిక కార్యదర్శిగా రంగు ప్రశాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా తాటికొండ శ్రీనివాస్, సలహాదారులుగా చిట్టి మల్ల మల్లికార్జున్, కట్ట రాజా వీరాచారి



ప్రత్యేక ఆహ్వానితులుగా రాంపల్లి రాజయ్య, రామోజు సందీప్ కార్యవర్గ సభ్యులుగా, మునిగంటి సుధాకర్ మామిడోజు సత్యనారాయణ, ముత్తోజు బిక్షపతి,కలికోటజయప్రకాష్,విజయగిరి ఈశ్వరయ్య , పెద్దప్యాట సతీష్ ముదుపు రాజేష్ , వల్లము పట్ల ఈశ్వరయ్య ఎన్నిక కాబడినారు.

# సేవా నిరతితో పని చేస్తే గుర్తింపు -పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రామక రవిందర్

**జనసముద్రం న్యూస్ కోహెడ నవంబర్ 3: (కోహెడ ప్రసాదరావు)**
ఉద్యోగులు సేవా నిరతితో పనిచేస్తే మంచి గుర్తింపు లభిస్తుందని పదవీ విరమణ అనంతరం అది మనస్తృప్తిని ఇస్తుందని తెలంగాణ పంచాయితీ రాజ్ మినిస్ట్రియల్ ఉద్యోగుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రామక రవీందర్ అన్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి ఉన్నత పాఠశాల లో రికార్డ్ సహాయకులుగా పనిచేస్తున్న రొడ్డ కుమార్ పదవీ విరమణ సందర్భముగా సోమవారం జరిగిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రసంగించారు.
కార్యాలయములో కిందిస్థాయి ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేస్తేనే ఉన్నతాధికారులు తమ విధులను మరింత సునాయాసంగా నిర్వహించడానికి అవకాశం ఉంటుందని ఉన్నారు.
రికార్డ్ సహాయకులుగా కుమార్ చేసిన సేవలను ఆయన ఈ సందర్భంగా శ్లాఘించారు. శనిగరం హై స్కూల్ లో సాధారణ ఉద్యోగిగా చేరిన కుమార్ ఆతర్వాతహుస్నాబాద్‌హైస్కూల్లో13 సంవత్సరములు సేవలందించి మన్నలను పొందాడని గుర్తు చేశారు. అలాగే మండల పరిషత్ చిగురుమామిడి ఇంజనీరింగ్‌కార్యాలయంహుస్నాబాద్,భీమదేవరపల్లి




లో పనిచేసి ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.
పదోన్నతి పై చిగురుమామిడి హైస్కూల్లో రికార్డ్ సహాయకులుగా చేరిన అనతి కాలములోనే అక్కడి ఉపాధ్యాయుల, విద్యార్థుల అభిమానాన్ని పొందారని అన్నారు. అనంతరం పలువురు కుమార్ సేవలను కొనియాడారు.
ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన జరుగిన ఈ కార్యక్రమంలో కుమార్ సేవలను అందరూ కొనియాడారు. కుమార్ లాంటి చిత్తశుద్ధి గల ఉద్యోగి అవసరమని తెలిపినారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంపీడీవో రామ్ రెడ్డి కైలాసం, మండల విద్యాధికారులు పావని, మనీలా రిటైర్డ్ పరిషత్ విద్యాధికారి వెంకట్ నరసయ్య, డాక్టర్ మురళీకృష్ణ, ఉపాధ్యాయిని సత్య, సేవా సమితి నిర్వాహకులు శ్రీమతి సంధ్యావలి, స్ఫూర్తి అధ్యక్షులు పందిళ్ళ శంకర్, కార్యదర్శి కరివేద రాజిరెడ్డి, ఆయన తో పని చేసిన పలువురు ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు, మాజీ మండల అధ్యక్షులు హుస్నాబాద్ ఆకుల వెంకన్న తదితరులు హాజరై కుమార్ ను చాలా ఆప్యాయతతో సన్మానించి వీడ్కోలు పలకడం జరిగినది. కుమార్ భావి జీవితం ఆరోగ్యంగా సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడాలని పలువురు వక్తలు కోరినారు.

# హైదరాబాదులోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారి ప్రచారంలో పాల్గొన్న హుజూర్నగర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జక్కుల మల్లయ్య



**జనసముద్రం న్యూస్ నవంబర్ 4 :**
సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి హైదరాబాదులోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారి ప్రచారంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జక్కుల మల్లయ్య గారు ,రెండో వార్డు మున్సిపల్ కౌన్సిలర్ జక్కుల శంభయ్య గారు, సూర్యాపేట జిల్లా తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి అధ్యక్షులు గూడెపు నాగలింగం గారు, హుజూర్నగర్ నియోజకవర్గం న్యాయవిభాగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కుల నవీన్ యాదవ్ ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు

# భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రభుత్వ నిర్మాణాల శాశ్వత నిర్మాణాలకు ప్రతిపాదనలు:-జిల్లా కలెక్టర్ హైమావతి

**జనసముద్రం న్యూస్ కోహెడ నవంబర్ 3:**
**(కోహెడ ప్రసాదరావు)**



సిద్దిపేట జిల్లాలో అధిక వర్షాలతో దెబ్బతిన్న ప్రభుత్వ నిర్మాణాల శాశ్వత నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లుజిల్లా కలెక్టర్ కె. హేమావతి వెల్లడించారు. సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ, జిల్లాలో కురిసిన అధిక వర్షానికి దెబ్బతిన్న పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి లో లెవెల్ వంతెనలు, కల్వర్టులు, రోడ్ల శాశ్వత నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. అదేవిధంగా అధిక వర్షాలతోదెబ్బతిన్న ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, మున్సిపాలిటీలో వివిధ నిర్మాణాల మరమ్మత్తుల కొరకు ప్రతి పాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ధాన్యం కోసిన వెంటనే నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి నిర్ణీత తేమశాతం వచ్చేవరకు కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని రైతులు ఆరబెట్టుతున్నారని, కానీ అకాల వర్షాలు సంభవించినప్పుడు ఆ ధాన్యం తడిసిపోవడం జరుగుతుంది. కాబట్టి రైతులు ధాన్యం కోసం వెంటనే కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రాకుండా నిర్ణీత తేమశాతం వచ్చేవరకు ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా వ్యవసాయ, ఇతర అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, శిక్షణ డిప్యూటీకలెక్టర్భవ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నా కొడుకుకు ప్రాణభిక్ష పెట్టండి ఆర్థిక సహాయం కోసం తల్లి ఎదురుచూపులు



**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 3)**
ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన గడప మాధవి బాలకృష్ణ దంపతులకు ఒక కొడుకు ఒక కూతురు కలరు. కొడుకు విగ్నేష్, మహర్షి స్కూల్ లో 6 వ తరగతి చదువుతున్నాడు. విగ్నేష్ కు రెండవసారి లివర్ ఆపరేషన్ ముస్తాబాద్ లోని పీపుల్స్ ఆసుపత్రిలో బుధవారం రాత్రి జరగనుంది ఈ కుటుంబం వద్ద డబ్బులు లేకపోవడంతో ఆర్థిక సహాయం కోసం తల్లి మాధవి దాతలను కోరుతుంది ఈ దంపతులకు తల్లి తండ్రి లేరు బాలకృష్ణ దంపతులు నిరుపేద కుటుంబానికి చెందినవారు. ఐడియా కంపెనీలో సిమ్స్ సేల్స్ చేస్తూ భార్య పిల్లలను పోషించుకుంటున్నాడు
రెక్కాడితే డొక్కాడని కుటుంబం వీరిది ఉండడానికి ఇల్లు కూడా లేదు ఈ క్రమంలో కొడుకు విగ్నేష్ కు 3 సంవత్సరాల వయసులో లివర్ వ్యాధి సోకింది అప్పుడు వైద్యం కోసం లివర్ సర్జరీ కోసం దాదాపు 8 లక్షల వరకు అప్పులు చేసి సర్జరీ చేయించారు మళ్ళీ కొన్ని నెలల నుండి విగ్నేష్ అనారోగ్యానికి గురికాగా మళ్లీ వైద్యులు లివర్ ఆపరేషన్ చేయాలని సూచించారు ఆపరేషన్ కు 3 లక్షల పైన ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. అప్పుడు జరిగిన సర్జరీకి తెచ్చిన అప్పులే ఇంకా 5 లక్షలు ఉందని మాధవి రోదిస్తూ తెలిపింది విగ్నేష్ అనారోగ్యానికి గురికాక ముందు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో అప్పులు చేసి ఇల్లు కట్టుకోవడం జరిగింది. బ్రతకడానికి కష్టంగా ఉండగా సొంత ఇంటి కల నిజమైందని సెల్ఫోన్ సిమ్ములు అమ్ముతూ హోమ్ లోన్ ఈఎంఐ లు కట్టుకుంటున్నారు.
ఈ క్రమంలో విగ్నేష్ కు మళ్ళీ లివర్ వ్యాధి సోకడంతో వైద్య ఖర్చు లేక ఈ దంపతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
తమ కొడుకు ఆపరేషన్ కోసం ఆర్థిక సహాయం అందించాలనిదాతలనుఈదంపతులువేడుకుంటున్నారు. మాధవి సెల్ ఫోన్ పే 9133934308 నెంబర్ కు నేరుగా దాతలు సహాయం అందించాలని కోరుతున్నారు.

# పత్తి కొనుగోలులో దళారుల ప్రమేయం ఉండవద్దు :-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట:నవంబర్ 3:**
పత్తి కొనుగోలులో దళారుల ప్రమేయం ఉంటే కొనుగోలు చేయవద్దని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని వెంకటేశ్వర కాటన్ మిల్ లో సి సి ఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షాహబోద్దీన్, సి. సి. ఐ అధికారులు, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సి సి ఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. 2025- 26 సంవత్సరంలో మద్దతు ధర క్రింద సి.సి.ఐ. కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈసారి ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 స్థాయిలలో స్లాట్ బుకింగ్ చేయడం జరుగుతుందని, ప్రతి స్థాయిలో 75 శాతం స్లాట్ లు బుక్ అయిన తర్వాత స్థాయిలో బుకింగ్ ఓపెన్ అవుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు నిబంధనల ప్రకారం పత్తిలో 8 నుండి 12 తేమ శాతం, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. ఆధార్ నంబర్ కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని, ఆధార్ కార్డులో ఫోటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్పట్టిలో ఫోటో దిగవలసి ఉంటుందని తెలిపారు.
క్రాప్ బుకింగ్ లో నమోదు చేసిన రైతుల నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి సమన్వయంతో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పత్తి కొనుగోలుతో పాటు వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో చేపట్టడం జరుగుతుందని, రైతులు నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్ చంద్, వైస్ చైర్మన్ ఆరీఫ్ సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భారత్ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడానికే ఆత్మ నిర్భార్భారత్.

**-ఆత్మనిర్భార్ భారత్ లక్ష్యసాధనకు కృషి చేయాలి.**
**- స్వదేశీ వస్తువులను వాడి, వాటిని ప్రోత్సహించాలి.బిజెపి.**
**-పార్టీ సంస్థాగత నిర్మాణం పైన కార్యకర్తలకు సూచనలు.**
**-ఘనంగా ఆత్మ నిర్మల్ భారత్ సంకల్పం అభియాన్ కార్యక్రమం..**





**కుందుర్పి, నవంబర్ 3, జన సముద్రం న్యూస్**
భారత ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడానికి ఆత్మనిర్భార్ భారత్ లక్ష్యం అని, ఆ లక్ష్యసాధనకు కృషి చేయాలని ఆ పార్టీ కార్యకర్తలుకు బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు, కొనకొండ్ల, రాజేష్ సూచనలుమేరకు ఆత్మ నిర్వార్భారత్ సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని కుందుర్పి మండలంలో మండల అధ్యక్షుడు, జి, శివశంకర్ అధ్యక్షతన ఆత్మనిర్భల్ భారత్ సంకల్ప అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన" ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప అభియాన్" కుందుర్పి మండలం ఇంచార్జ్ జిల్లా ఉపాధ్యక్షులు ,జిల్లా కో ఇన్చార్జ్ ,ముప్పూరి దేవరాజ్ మండల కమిటీలను పరిశీలించారు. ఈ మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి కార్యకర్తలకు భారతీయ జనతా పార్టీ సంస్థఘత నిర్మాణంపై కార్యకర్తలకు నాయకులకు పలు సూచనలు చేశారు.
అనంతరం ప్రతి ఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ స్టిక్కర్లను అతికించి స్వదేశీ వస్తువులను వాడాలని కోరారు. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో స్వదేశీ వస్తువులను వాడాలని చెప్పారు. ప్రతి ఇంటిలోను సమాజంలోనూ గ్రామంలోనూ స్వదేశీ వస్తువులను ఉపయోగించిన్నారు. భారత్ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడానికి 'ఆత్మ నిర్భర్ భారత్ అన్నారు.
ఆత్మ నిర్వార్భారత్ 'లక్ష్యసాధనకు కృషి చేయాలని వారికి అవగాహన కల్పించడారు.
ఈ కార్యక్రమంలో ఆత్మ నిర్వార్భారత్ జిల్లా సిఓ, ఇన్చార్జ్ ,ముప్పూరి దేవరాజ్, మండల అధ్యక్షుడు, జి, శివశంకర్, కళ్యాణ్ దుర్గం, అసెంబ్లీ కో కన్వీనర్, కే, గంగాధర్ ,మాజీ మండల అధ్యక్షుడు, సీనియర్, నాయకులు , వెంకటేష్ బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ ,పాతన్న, మహాంతపురం రవి, వన్నూరు స్వామి,మంజునాథ్,కృష్ణకిరణ్తదితరులుపాల్గొన్నారు

# కార్తీక సోమవారం కేదారేశ్వర స్వామి, సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకోవడం లోక కళ్యాణం&మహాభాగ్యం.

**జనసముద్రం న్యూస్ నవంబర్ 3 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**



కార్తీక మాసం సందర్భంగా మహాపర్వ దినమైన శివకేశవ ప్రీతిపాత్రమైన సోమ వారం కేదారేశ్వర స్వామి వారి వ్రతం మరియు సత్యనారాయణ స్వామి వారి వ్రతములు సంయుక్తంగా నిర్వహించుకోవడం అత్యంత విశేషమైనది. దివ్య క్షేత్రం భద్రాచలం కళ్యాణ మండపం ప్రాంతంలో పట్టాభి రామయ్య మంజుల దంపతులు శివ కేశవ ప్రీతిగా కేదారేశ్వర స్వామి వ్రతం, సత్యనారాయణ స్వామి వారి వ్రతం సంయుక్తంగా నిర్వహించుకున్నారు. కార్తీక మాసంలో శివకేశవులను పూజించడం ఎంతో విశేషమైనదని లోక కళ్యాణ కారణమైనదని పురోహితులు రవికుమార్ శర్మ తెలియజేశారు. శివ కేశవ అనుగ్రహంతో ఉభయ తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి పథంలో పయనించాలని పండితులు ఆకాంక్షించారు. స్వామి వార్లు ఆశీర్వదించారు.

## ఘనంగా ఎల్. వి. ప్రసాద్ నేత్రా వైద్య విజ్ఞాన సంస్థ ప్రారంభం.

## – స్వాతంత్ర్య సమరయోధులు, ఎన్, శ్రీరామరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నేత్ర సంస్థ



**కుంధుర్పి, నవంబర్, 3 జన సముద్రం న్యూస్:**
మడకశిర నియోజకవర్గంలోని నీలకంఠాపురం గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన నీలకంఠాపురం శాంతా & జయరాం నేత్ర కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంకు మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త ,తలారి రంగయ్య పాల్గొన్నారు.
వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ,బోయ, తిప్పేస్వామి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు, దొడగట్ట నారాయణ, బిక్కి హరి, కళ్యాణదుర్గం, కుందుర్పి ఎంపీపీలు, ఆంజనేయులు, నాగరాజు, లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతరెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు తలారి చరణ్, మునిసిపల్ విభాగం అధ్యక్షులు దొడగట్ట మురళి, జిల్లా కార్యదర్శి ఎర్రంపల్లి కృష్ణమూర్తి, యూత్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి రామాంజినేయులు యాదవ్, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కామాక్కపల్లి మల్లి,జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు కైరేవు ప్రతాప్, వైసీపీ యువ నాయకులు నరేష్, వేణు, హులికల్లు మల్లి, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# 24వ వార్డులో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 3 :**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 24వ వార్డులో మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది.
ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజికవర్గ తెలుగు యువత కోమటి వీరు, 5వ బూత్ ఇంఛార్జి పుర్రు నాగేశ్వరరావు, 24 వ వార్డు అధ్యక్షులు బొమ్మరబోయిన పూర్ణచంద్రరావు సచివాలయం సిబ్బంది పాల్గొని ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు అందజేశారు.



# ఘనంగా రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలుడు కల్యాణం



**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 3)**
కార్తీకమాసంలో ప్రతిఏటా జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం వేణుగోపాలుడు కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిపారు ఉదయం రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారిని బాలాలయం నుండి డప్పు చప్పుళ్ల మధ్య ఎదుర్కోలు నిర్వహించి ఎడ్ల అంగడిబజార్ కల్యాణ మండపానికి తీసుకువచ్చి గ్రామ పురోహితులు వేద పండితుల మధ్య స్వామి వారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపారు స్వామివారి కల్యాణాన్ని తిలకించడానికి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు అనంతరం కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు అశ్విని హాస్పిటల్ వైద్యులు డాక్టర్ జి.సత్యనారాయణ స్వామి అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram